25/5/57

సంపుటము 1౨ సంచిక 137 Regd. 1938. Regn. 45.

గోలకొండపత్రిక

హైదరాబాద్, శనివారం 25-5-57 సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి ఎం. ఏ. 4 పేజీలు 7 నయాపైసలు

కృష్ణా పుష్కర పారిశ్రామిక, సాంస్కృతిక వ్యావసాయిక ప్రదర్శనము
జూన్ రెండవ వారములో ప్రారంభించబడును
స్టాల్సు వలయువారు 1వ తరగతి స్టాలుకు రు. 150/-, రెండవ స్టాలుకు రు. 100/-లు చెల్లించి రిజర్వు చేసుకోగలరు. ఆలస్యమైనచో స్టాల్సు దొరుకుట దుర్లభము.
రాజగోపాల్
17/86, నవ్యాసిరాజు వీధి, గాంధీ
టెలిఫోను: 524.

అణు ఆయుధాల అధికోత్పత్తివలన ఏర్పడిన భీకరపరి

సోమవారంనాడు హైదరాబాద్‌లో అస్తమించిన ఆంధ్ర కేసరి శ్రీ ప్రకాశంగారి భౌతిక కాయాన్ని ఆ మరునాడు గాంధీ భవనంనుండి అంబర్‌పేట స్మశాన వాటికకు ఊరేగింపులో తీసుకొని వెడుతున్న దృశ్యం. — ఫొటో: బిలాల్

ఇండియా, జపానుప్రధానులఆందోళన

అణుయుద్ధమేవస్తే సర్వనాశనం తప్పదని నెహ్రూ, కిషి వివరణ

అణుప్రయోగాల్ని వెంటనే విరమించాలని సంయుక్త ప్రకటనలో అభ్యర్థన

న్యూఢిల్లీ, మే 24

అణుప్రయోగాల్ని వెంటనే నిలిపివేయవలసిందిగా భారత, జపాన్ దేశాల ప్రధాన మంత్రులు నేడు ఒక సంయుక్త ప్రకటనలో అణు ఆయుధాలుగల మూడు అగ్రరాజ్యాలను సవినయంగా విజ్ఞప్తిచేశారు.

ఉభయ ప్రధానమంత్రుల చర్చల అనంతరం విడుదల చేయబడిన సంయుక్త ప్రకటనలో అణు ప్రయోగాలతో సంబంధంగల అగ్రరాజ్యాలు అణుప్రయోగాల్ని వెంటనే నిలిపివేసి, అన్ని విధాలయిన అణుఆయుధాల్ని నిషేధించడానికి ఒక ఒప్పందాన్ని చేసుకోగలవని ఆశాభావాన్ని శ్రీ నెహ్రూ, కిషి లు వెలిబుచ్చారు.

అర్థిక సహకారం మున్నగు ఉభయ దేశాలకు సంబంధించిన అంశాలు, అనేక అంతర్జాతీయ సమస్యలపై ప్రధాను లిరువురూ చర్చలు జరిపినట్లు ఆ ప్రకటనలో పేర్కొనబడింది. భారతదేశ స్వాతంత్ర్య పర్వ ప్రజాశిక్షణ అనులు జరుపడంలో జపానుప్రధాని చేసిన సంపూర్ణ సహకారాన్ని వారిద్దరూ చేశారు- ఆ సంయుక్త ప్రకటనలో యింకా ఇలా ఉంది:

మే 28 నుండి మే 25 వరకూ భారతదేశంలో పర్యటిస్తున్న జపాను ప్రధాని కిషి ఢిల్లీలో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని, అర్థిక వాణిజ్య పరిశ్రమల మంత్రులతో చర్చలు జరిపారు- ఉభయపక్షాలవారు చర్చలు సౌహార్దాపూర్వక స్నేహ వాతావరణంలో జరిగినవి- ఈ చర్చలవలన మరి అభివృద్ధియాల్ని ఒకరు బాగా అవగాహనం చేసుకొన్నారనీ, ఉభయ దేశాల స్నేహసంబంధాలు పెంపొందించబడినాయనీ జాన్ థాపిస్తున్నాడు- ప్రజాస్వామ్య జీవనంలో ఉభయదేశాలకూ విశ్వాసంఉన్నది.

"సమ్మేళనం నిజాయితీతో వ్యవహరిస్తే అంతర్జాతీయ విషయాలన్నీ కాండుంగ్‌సభ 10 సూత్రాల పర్యవసానమని భావించి శాంతియుతంగా పరిష్కరించవలసినవి కాణాని ఉభయప్రధానులూ నమ్ముతున్నారు- ఉభయదేశాలు, మరియు ప్రపంచ ప్రయోజనార్థం శాంతిపరిపోషణకు ఈ దేశాలు అంకితమైనట్లు వారు పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యానికి అణుఆయుధాల్ని ఎక్కువగా ఉత్పత్తి చేయడం వలన మొత్తం మానవ జాతి భయకంపితమవుతున్నది. నేడు ప్రపంచాన్ని ఎదుర్కొంటున్న చాల ముఖ్యమయిన సమస్యఇది. ఉభయ ప్రధానులూ ఈ విషయమై చాల ఆందోళన చెందుతున్నారు. యుద్ధ సమయంలో అణుఆయుధాల్ని ప్రయోగిస్తే మొత్తం మానవ జాతినంతా నిర్మూలించిపోగలదు. అణుప్రయోగాలవలన విడుదలయ్యే రేడియోధార్మిక వలన మానవ జాతికి దుష్ఫలితాలు కలుగుతున్నవి.

"ఈ ప్రయోగాల్ని వెంటనే ఆపివేయాలని అగ్రరాజ్యాలను ఉభయ ప్రధానులూ వినయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నారు. మొత్తం ఈ అణు ఆయుధాలనే నిషేధించడానికి వారు తమ ఒప్పందాన్ని చేసుకోవాలి.

"జపాను ప్రధాని భారత దేశ శాంతి మంత్రపర్వ ప్రణాళిక విషయానికి సంతృప్తిని ప్రకటించారు. ఉభయ దేశాలమధ్య సాంస్కృతిక సంబంధాలను పెంపొందించుకోవాలని ప్రధానులు భావిస్తున్నారు".

పెక్కు సమస్యలపై ఏకీభావం

అణు ప్రయోగాల్ని నిషేధించవలసిన ఆవశ్యకత, శాంతి పరిపోషణ, ఇండియా-జపాను దేశాలమధ్య ఆర్థికసహకారం విషయమై తమకూ భారత ప్రధాని నెహ్రూకూ మధ్య పరిపూర్ణమైన ఐక్యభావం ఉన్నదని శ్రీ నెహ్రూతో 80 నిముషాలపాటు చర్చలు జరిపిన తదుపరి జపాను ప్రధాని శ్రీ కిషి నేడు విలేకరుల సమావేశంలో ప్రకటించారు.

అణుఆయుధాలపట్ల జపాను ప్రభుత్వవైఖరిని వివరిస్తూ "అణుఆయుధాల్ని కలిగి ఉండకూడని మేము పూర్తిగా వ్యతిరేకులం" అని శ్రీ కిషి అన్నారు- అమెరికా ప్రభుత్వం జపానులో అణుఆయుధాల్ని నిల్వచేయగోరితే కూడా వ్యతిరేకించగలమని ఒక ప్రశ్నకు జవాబిస్తూ కిషి తెలియజేశారు.

జపానులో పర్యటించాలని నెహ్రూకు ఆహ్వానం

జపానులో పర్యటించవలసిందిగా భారత ప్రధాని నెహ్రూకు తాను ఆహ్వానించానని, ఆయనకంగీకారంతో ఆ ఆహ్వానాన్ని ఆమోదించారని శ్రీ కిషి అన్నారు- "మా ప్రధాని మా దేశంలో పర్యటించాలనే మా ప్రభుత్వమేగాక జపాను ప్రజలు కూడ కాంక్షిస్తున్నారు" అనిఆయనన్నారు.

కాశ్మీర్ సమస్య

పాకిస్తాన్ ప్రధాని సుహ్రావర్దీ జపానులో పర్యటించినప్పుడు కాశ్మీరు సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని తాను సూచించానని కిషి అన్నారు- "నేనీ విషయమై పాకిస్తాన్ అంతర్మథనం- ప్రశాంతంగా ఉభయులూ సంతృప్తికరంగా ఉండేటట్లు సమస్య పరిష్కరించబడుతున్న ఈ సమస్యను పరిష్కరించుకోవాలని నా అభిప్రాయం" అని ఆయనన్నారు.

చైనాను గురించే సమస్య

కమ్యూనిస్టు చైనాకు సమితిలో ప్రవేశమివ్వే సమస్యను చర్చించారా అని ప్రశ్నించగా శ్రీ నెహ్రూ అలాంటిదాన్ని ప్రస్తావించలేదనీ, చైనాలో జాతీయవాదానికి అనుకూలించగలంగా కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని కూలదోయడం సాధ్యంకలేదనీ కిషి అన్నారు- ఈ ప్రశ్నను పరిశీలించడానికి ఇది తగిన సమయంకాదని ఆయనన్నారు. జాతీయచైనా (ఫార్మోసా)లోకూడ చేసుకొన్న ఒప్పందం, కమ్యూనిస్టు చైనా దురాక్రమణవారు అని విశ్వాసమితి పేర్కొనడం తమ నిర్ణయానికి కారణమని ఆయనన్నారు.

ఆర్థిక సహకారం

భారతదేశంలో జపాను ఆర్థిక సహకారం ప్రశ్నను ఉభయ ప్రభుత్వాలూ కొంతకాలంగా పరిశీలిస్తున్నవని ఆయనన్నారు. యంత్రాలు తదితర పరికరాల దిగుమతికి తీర్చుకాలిక క్రెడిట్ కావాలని భారతదేశం కోరుతున్నది- కాని పరికరాల విషయమై విభేదాలున్నవి- ఈ విభేదాలు కొన్ని ఇటీవల తగ్గినవి- మిగిలిన వాటినికూడ తొలగించడానికి ఉభయదేశాలూ తమ ప్రయత్నాలు చేస్తే ఒక ఒప్పందానికి రావచ్చు.

"నీటో" సైనిక ఒప్పందంలో చేరే అశోచన జపానుకులేదనీ, మరోసారి ఆసియా - ఆఫ్రికా దేశాల సమావేశాన్ని బరిపాలనలోనికాని జపాను వ్యతిరేకించదనీ ఆయనన్నారు.

రష్యాలో ఇంకా 10,000 మంది జపాను సైనికులున్నారనీ, ఈ విషయమై రష్యాతో చర్చలు జరుపుతున్నామనీ ఆయనన్నారు.

అణుప్రయోగాల్నివెం

నిషేధించాలని విజ్ఞప్తి

కృష్ణమీనన్ నవరణతో రాజ్యసభలో అనధికార తీర్మానం ఆమోదం

న్యూఢిల్లీ, మే 24

మొత్తం అణుఆయుధాల్ని నిషేధించడానికి దోహదపడేటట్లు అణుప్రయోగాల్ని వెంటనే విరమించుకోవలసిందిగా అగ్రరాజ్యాలను కోరే అనధికార తీర్మానాన్ని ఐదు చర్చ అనంతరం కొన్ని సవరణలతో రాజ్యసభ నేడు స్వీకరించి ఆమోదించినది.

శ్రీ గోవింద రెడ్డి (కాంగ్రెసు-తెలంగాణా) ప్రతిపాదించిన తీర్మానం మానవజాతికి భయంకరంగా పరిణమించిన అణుప్రయోగాల్ని నిలిపివేయడానికి ఏమి చేయాలో ఆలోచించడానికి ప్రపంచరాజ్యాల సమావేశాన్ని భారతప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరుతున్నది-

కాని చర్చలో జోక్యం కలిగించుకొన్న ప్రధాని నెహ్రూ, రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ భారతదేశం ప్రపంచరాజ్యాల సమావేశాన్ని జరపాలనే భావాన్ని వ్యతిరేకించారు. అట్టిసమావేశం వాస్తవికమయినదే కాదు, సాధ్యమూ కాదని శ్రీ నెహ్రూ అన్నారు. మరే దేశమయినా అట్టి సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరవచ్చు. కాని భారతదేశం ఈ విషయమై తొలి ప్రయత్నాన్ని జయిస్తే, దానివలన ఆశయం నెరవేరకపోగా భారతదేశంపట్ల వ్యతిరేక భావం పెరుగుతుంది.

శ్రీ కృష్ణమీనన్ మాట్లాడుతూ పార్టీరాజ్యసమితి తటస్థవైఖరి తీసుకొంటున్నదని, ఈ విషయంలో ఏమైనా చేయాలనే భావం సమితికి లేదని తేలితే తప్ప ఈ విషయమై కార్యాచరణ చర్యలను తీసుకోవడం సమంజసమని ఆయనన్నారు. ఇక ఉక్కునిరోధక శక్తిని ఎక్కువగా కలిగి ఉంటుంది.

ఉక్కుకంటె గట్టి గాజుపదార్థం

న్యూయార్క్, మే 24

ఉక్కుకంటె బలంగా, అల్యూమినం కంటె తేలికగా ఉండే సైరో సిరం అనే కొత్త పదార్థాన్ని కార్నింగ్ గాజు కంపెనీవారు కనుగొన్నారు- ఈ పదార్థం గాజును తయారు చేసినట్లే సైరోసిరం మన్నుతో తయారు చేయబడుతుంది. ఇది ఉక్కునిరోధక శక్తిని ఎక్కువగా కలిగి ఉంటుంది.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశం

నేడే ప్రధాని యింట ప్రారంభం

న్యూఢిల్లీ, మే 24

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ తన రెండురోజుల సమావేశాన్ని ప్రధాని నెహ్రూ యింటరేపు ప్రారంభిస్తుంది- కాంగ్రెసును పునరుద్ధరించే పర్యాన్ని పరిశీలించి జూన్ 1, 2 తేదీలలో జరిగే ఎ-ఐ-సి-సి- సమావేశం ముందుంచే తీర్మానాల్ని వర్కింగ్ కమిటీ రూపొందిస్తుంది.

పి. సి. సి. విలీనీకరణకు ఎ. ఐ. సి. సి. సమ్మతి

కర్నూలు, అనంతపురం డి.సి.సి.ల వ్యవస్థాధికారాల్లో మార్పులు

అనంతపూర్, మే 24

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం నిన్న యిక్కడ సమావేశమైనప్పుడు మొత్తం రాష్ట్రానికి ఒకే కాంగ్రెస్ సంఘం ఉండేందుకు వీలుగా ఎ. పి. సి. సి.లో విలీనీకరణను కోరుతూ హెచ్.పి.సి.సి.కావించిన తీర్మానాన్ని ఆమోదించింది.

ఈ సమావేశానికి ఎ- పి- సి- సి- అధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అధ్యక్షత వహించారు.

త్వరలో విలీనీకరణను సాధించేందుకు ఉభయ పి-సి-సి-ల అధ్యక్షులు తమ తమ కార్యవర్గాలు తీసుకోవాలని కోరుతూ మరో తీర్మానం కూడ ఆమోదించి కూడా.

కూడ్ప కృష్ణాజిల్లా కాంగ్రెసు కమిటీ, నెల్లూరు కృష్ణాజిల్లా కాంగ్రెసు కమిటీలకు రెండేసి విభాగాలు ఏర్పరచి ఒకే పి-సి-సి-గా రూపొందించాలనీ; అదోని, అల్లూరు తాలూకాలను కర్నూలు జిల్లాలో చేర్చాలనీ, రాయదుర్గం తాలూకా కాంగ్రెసు కమిటీని అనంతపురం డి.సి.సి.లో చేర్చాలనీ కూడా ఎ-పి-సి-సి- కార్యవర్గం నిర్ణయించింది.

వెనుకబడిన తరగతుల సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి పదమంది సభ్యులతో ఒక ఉపసంఘం కూడా ఆర్పాటు చేయబడింది.

ఈ ఎ- పి- సి- సి- సమావేశానికి సభ్యులందరూ హాజరయ్యారు. ప్రత్యేకాహ్వానితులై కాంగ్-పి-సి-సి-అధ్యక్షుడు శ్రీ ఎన్- సరోత్తమరెడ్డి, మంత్రులు కాసు బ్రహ్మానందరెడ్డి, పట్టాభిరామారావు, సంజీవయ్య, పి-పి- రాజు, తిమ్మారెడ్డి గార్లు కూడా హాజరయ్యారు. (యు-పి ఐ)

జూన్‌లో మూడేండ్ల డిగ్రీకోర్సులు

వివిధ కళాశాలలలో ప్రారంభం

హైదరాబాద్, మే 24

ఉస్మానియా విశ్వవిద్యాలయం దాని అనుబంధ కళాశాలలు వేసవి సెలవుల అనంతరం మళ్ళీ జూన్ 21 వ తేదీన తెరవనున్నాయి.

శ్రీ యానివర్సిటీ కోర్సు తరగతి ప్రవేశ పరీక్షాన్తుల చేరవలసిన తుదిగడువు 1957 జూన్ 21 వ తేదీ. మిగిలిన తరగతులకు జూన్ 25వతేదీ- ఈ తేదీల అనంతరం చేరే దరఖాస్తులు స్వీకరించబడవు-

యూనివర్సిటీ కళాశాలలలో 1957 జూన్ నుండి ఆర్ట్సు, సైన్సు, కామర్స్ విషయాలలో మూడేండ్ల డిగ్రీకోర్సు, టీచర్ శిక్షణలో కోర్సులు నిర్వహించబడుతుంది. ఈ విశ్వవిద్యాలయంలో గాని, ఆమోదించబడిన యితర విశ్వవిద్యాలయాలలో గాని డిగ్రీ కోర్సు పరీక్షలో ఉత్తీర్ణులయిన విద్యార్థులు లేక ఆంధ్ర లేక దేశ పరిభుత్వపు హైయర్ సెకండరీ పరీక్ష-11 వ తరగతిలో ఉత్తీర్ణులయినవారు గాని లేక వాటితో సమానంగా పరిగణించబడిన ఇతర పరీక్షలలో ఉత్తీర్ణులయినవారుగాని యీ కోర్సులలో చేరవచ్చును.

ఆర్ట్సు, సైన్సు, కామర్సు విషయాలలో ఇంటర్మీడియేట్ పరీక్షలో ఉత్తీర్ణులయిన విద్యార్థులు రెండు సంవత్సరాల బి-ఎ, బి యస్-సి, బి-కాం, డిగ్రీ జూనియర్ తరగతులలో చేర్చుకోబడుతారు.

పచ్చేరాకే కేంద్ర అప్పులకు తన్న బిల్లు, కాపీ రైటుబిల్లుల మీద చర్చలు జరిగి లోకసభలో. ఆమోదిస్తారు.

మే 31న లోకసభ సమావేశం వాయిదా పడుతుంది.

మే 31తో లోకసభ వాయిదా

న్యూఢిల్లీ, మే 24

సాధారణ బడ్జెటుమీద లోకసభలో యీనెల 28, 29, 30 తేదీలందు మూడుదినాలు చర్చ జరుగుతుంది. మే 31వ తేదీనాడు ఆర్థిక మంత్రి సమాధానమిస్తాడు.

జమాబంది పనికి దెబ్బ

గ్రామాధికారుల నమ్మె వైఖరి

హైదరాబాద్, మే 24

గ్రామాధికారులు సమ్మెకు పూనుకున్నందున కృష్ణా, గుంటూరు, నెల్లూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో జమాబంది పని దెబ్బతిన్నదని రేపు రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శ్రీ పాయ్ విలేకరులతో అన్నాడు.

గ్రామాధికారులు కూడ వసూలు చేసిన భూమిశిస్తులను మాత్రంకట్టకుండ తప్పనంటూ ప్రెజర్లో కదులుతున్నారని అయన అన్నాడు.

తమ జీతాలను పెంచాలన్న కోర్కెను ప్రభుత్వం పరిశీలించడంలేదనే భావంతో గ్రామాధికారులు తమ సమస్యల నిర్లక్ష్యం చూపుతున్నారు. కొన్ని చోట్లనయితే స్టేషనరీ, ఫారాల సప్లయి కాలేదన్న సాకుతో గ్రామాధికారులు జమాబంది పనిపూర్తి చేయలేదు.

దారుణమైన అణుబాంబు

న్యూయార్క్, మే 24

1945 లో హిరోషీమాలో వేయబడినదానికంటె కొంచెం పెద్దదయిన అణుబాంబు ఇప్పుడు తయారయ్యే శక్తి అమెరికా అణుశక్తి కమీషన్ సభ్యుడు హరోల్డ్ బ్రాన్ప్రకటించాడు-

20,000,000 టన్నుల టి. ఎన్- టి-శక్తితో అట్టి బాంబును అమెరికా తయారు చేస్తున్నదని అయనన్నాడు- హిరోషీమాలో వేసిన బాంబు 20,000 టన్నుల టి-ఎన్-టి-శక్తికలది.

పార్లమెంటు కార్యక్రమాల టేప్ రికార్డింగ్

న్యూఢిల్లీ, మే 24

ఉభయ పార్లమెంటు సభల్లో కార్యక్రమాలన్ని యిప్పుడు టేప్ రికార్డింగ్ యంత్రాలతో పనిచేస్తున్నందున ఉపన్యాసాలను మళ్ళీ పరిశీలించుకోవాలన్నా, ప్రాంతీయ భాషల్లో మాట్లాడినవారి ఉపన్యాసాలు తర్జుమా చెయ్యాలన్నా చాలా సమయం ఆదా అవుతుంది.

జీవిత భీమాకార్పొరేషన్ ఉద్యోగుల

సర్వీసు పరిస్థితులు

మళ్ళీ పునః పరిశీలించడం ఉండదని లోకసభలో ఆర్థిక మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మే 24

జీవిత భీమా కార్పొరేషన్ ఉద్యోగుల సర్వీసు పరిస్థితుల్ని పునః పరిశీలించడం జరగదని ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు లోకసభలో స్పష్టపరిచారు.

జీవిత భీమా కార్పొరేషన్ లీనీకరణ అనంతరం తమ నిర్ణయానికి తన కారణాన్ని చెయడానికై శ్రీ కృష్ణమాచారి జీవితభీమా కార్పొరేషన్ బిల్లుపై చర్చలో జరిగిన పరిణామాలు, బిల్లు ఆమోదించిన పరిణామాలు, బిల్లు ఆమోదించిన.

ఆర్థికమంత్రి ప్రతిపాదించినదూరో రెండు బిల్లులపై మాత్రమే లోకసభ చర్చను ప్రారంభించినది. అందోళన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టానికి సవరణ చేయగోరుతున్నది- మరొకటి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టానికి సవరణను ఉద్దేశిస్తున్నది- ప్రజాసంఘం మీడియంటరం సభ్యుడైన పి. వి. కె. సంజీవయ్య ఆ సవరణలను ఆమోదించడానికి నిరాకరించారు. ఆ సవరణలు ఆమోదించబడితే ఆ సంస్థలు ప్రభుత్వ కార్యదర్శుల సమావేశంలో ప్రవేశపెట్టబడాలని విజ్ఞప్తి చేశారు.

ఎంపీ కె. కె. నాయర్, విలేకరుల్ని కార్యదర్శులుకూడ ఎందు పాల్గొన్నారు- "ఎవరైనా తప్పుచేస్తే అతనిని శిక్షించి తీరాలి" ఈ సవరణ ప్రతిపాదన జరగాలని మంత్ విజ్ఞప్తి చేశారు.

అవినీతి నిరోధకక్షి

తన వాగ్దానాన్ని నెరవేర్చడంలో సహాయపడాలని ఉద్యోగులకు మంత్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 24

కేంద్రహోంమంత్రి పండిత్ గోవింద్ వల్లభ్ పంత్ నేడిక్కడ కేంద్ర ప్రభుత్వ కార్యదర్శుల సమావేశంలో ప్రసంగిస్తూ అవినీతి నిర్మూలనకు కృషిచేస్తానని తాను పార్లమెంటుకు యిచ్చినహామీని నెరవేర్చడానికి ప్రభుత్వ కార్యదర్శులు తమకుసహకరించవలసిందని విజ్ఞప్తి చేశారు.

ఏంజీ కార్పొరేషన్, విలేకర్సుతోపాటు కార్యదర్శులుకూడ యిందు పాల్గొన్నారు- "ఎవరైనా తప్పుచేస్తే అతనిని శిక్షించి తీరాలి" ఈ సవరణ త్వరితగతిన జరగాలని మంత్ విజ్ఞప్తి చేశారు.

ప్రధాని నెహ్రూ చిరకాల వాంఛ

జపాన్‌లో పర్యటించాలని

న్యూఢిల్లీ, మే 24

జపాను దేశం బాల్యంనుండి తనను ఆకర్షించినదని, అందు పర్యటించాలని గత బిజ్జ్ బిండ్లుగా వాంఛిస్తున్నానని శ్రీ నెహ్రూ జపాను ప్రధాని కిషికి నేడిక్కడచేయబడిన పౌర సన్మాన సభలో అన్నారు.

జపాను ప్రధాని ఆ దేశంలో పర్యటించమని తనను ఆహ్వానించారని, ఈ విధంగా తన చిరకాల వాంఛకు సాకారమగగలదని శ్రీ నెహ్రూ అన్నారు. నవ ప్రపంచానికి చిహ్నమైన పురోగామి జపాన్ అంటే తనకు చాల గౌరవమున్నదని ఆయన అన్నారు.

ఢిల్లీ మునిసిపల్ కమిటీ ఆజాద్ పార్కులో ఏర్పాట్లు చేసిన ఈ పౌర సన్మాన సభలో భారత ప్రధాని నెహ్రూ జపాను ప్రధాని కిషికి ప్రసంగిస్తూ ఉభయ దేశాల మధ్య బిన్నత్యవసరమున్నదని- ప్రపంచశాంతి, అంతర్జాతీయ ప్రజా స్వామ్యం అనే ఆశయ సాధనకు బిన్నరాజ్య సమితి ద్వారా అన్ని విధాలా సహకరించి పని చేయాలని ఉభయ దేశాలు ప్రమాణం కైకొన్నవి.

1-తో లోకసభ వాయిదా

న్యూఢిల్లీ, మే 24

[illegible] లోక 29, 30 తేదీ [illegible] కార్య [illegible] అర్థిక [illegible] న- [illegible] అత్యుకం [illegible] లోక సభ సమావేశం [illegible]-

[illegible]

నమూనా నానికై 3 ఔన్సుల ఫలాలు

అవసరమని నిపుణుల అభిప్రాయం

హైదరాబాదు, మే 24

భారత దేశంలో యిక్కడ పండిన వారూ 1 రి ఔన్సుల ఫలాలను స్వీకరిస్తున్నారట. కాని సమూహానికై 3 ఔన్సుల ఫలాలు స్వీకరించడం అవసరం.

ఆహారంలో తగినంత పోషకపదార్థాలను అభివృద్ధి పరిచి ప్రజలలో ఎక్కువ సమూహార దృష్టి పెర్పరచేందుకు ప్రభుత్వం ఎక్కువ పండ్లతోట అను పెంచవలసిన్నది. పండ్లతోటల పెంపకం విషయమై పరిశోధనలు పొనుతున్నాయి. విశాఖ, గుంటూరు జిల్లాలలోని వ్యవసాయ పరిశోధన కేంద్రాలలో పండ్ల పెంపకానికి గాను కొంత ప్రదేశం కేటాయించ బడుతున్నది.

ఢిల్లీలో కిషి కార్యక్రమం

కేంద్రప్రముఖులందరిలో చర్చలు

న్యూఢిల్లీ, మే 24

ఈనెల న్యూఢిల్లీలో జపాన్ ప్రధాని నొబూసుకే కిషి పాల్గొనే కార్యక్రమాలలో పాల్గొన్నారు.

కిషి ఉదయం 9 గంటలకే ఉప రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్‌తో కలిసి 40 నిముషాలు చర్చించారు. కిషి వెంట ఆయనతో వచ్చిన కొందరు అధికారులు కూడా ఉన్నారు.

ఆ తరువాత కిషి, కేంద్రార్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, పరిశ్రమలమంత్రి శ్రీ మహావీర్ త్యాగి అను కూడా కలిసి మరో గంటసేపు చర్చలు జరిపారు.

ఆ తరువాత కిషి 10.50 లకు పార్లమెంటు భవనానికి వెళ్ళారు. అక్కడాయన లోకసభ స్పీకర్ శ్రీ అనంతశయనమయ్యంగార్‌ను కలిసి మాట్లాడారు.

కిషిలో వచ్చినవారు పార్లమెంటు సమావేశాన్ని చూడడానికి పోగా కాలు, కాయితాలు దుకాణంలో సభా ప్రధానసచివాలా గదికి వెళ్లి అయనతో మాట్లాడారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బార్ కౌన్సిల్ కార్యాలయం హైదరాబాదులో హైకోర్టు రెండో ప్రధానన్యాయాధీశుడిగా పోస్టాఫీసు శిక్షణకళల గాంధీజీనగరులోని 1-1-966 నంబరు ఇంటికి మార్చబడింది.

ఈ ఆశయముతో దక్షిణదేశ భాషలయందు చౌకధరకు ఉత్తమ గ్రంథాలను ప్రకటించుటకొరకు దాక్షిణాత్య భాషల బుక్ ట్రస్టు ఒకటి నెలకొల్పబడినది. ఈ సంస్థ పక్షాన దాక్షిణాత్య భాషలలో మంచి గ్రంథాలు సరసమైన ధరలకు అందజేయు కార్యక్రమము ప్రారంభమైనది. ఇది యితర వాఙ్మయ సంస్థలకు మార్గదర్శకమైన కార్యక్రమము. నాలుగురోజులక్రింద బుక్ ట్రస్టు వారు ప్రకటించిన గ్రంథాల ఆవిష్కరణోత్సవము జరిగినది. ఈ ఆవిష్కరణ సభలో శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారిగారు చేసిన ప్రసంగము ప్రబోధకరముగా నున్నది. తమ ప్రసంగములో వారి సహజధోరణి ననుసరించి, గ్రంథ ప్రకటననుగూర్చి విలువగల సూచనలను గావించి యున్నారు. ఈ సూచనలు అనుసరించదగినవిగానున్నవి. ఈ సందర్భమున శ్రీ రాజగోపాలాచారి గారు తమ ప్రసంగములో పెద్ద యెత్తున ఉత్తమ గ్రంథాలను సరసమైన ధరలకు వివిధ భాషలలో ప్రకటించుటకొరకు ప్రచురణ కర్తలకు ప్రభుత్వము కావలసిన కాగితమును అసలు ధరకు సరఫరా చేయవలెనని సూచించి యున్నారు. ఈ సూచననుగూర్చి ప్రభుత్వము ఆలోచించి, అనుకూల నిర్ణయము చేయగలదని ఆశించుచున్నాము.

ఆంధ్ర కేసరికి భక్త్యంజలులు

హైదరాబాద్, మే 24

ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి అస్తమయంపట్ల తీవ్ర సంతాపాన్ని వెల్లడిస్తూ పలు చోట్ల జరిగిన సంతాపసభల వార్తలు మాకు చేరుతున్నాయి. వాటిని క్రింద ఇస్తున్నాం:

ఆంధ్ర కేసరి ప్రకాశంపంతులు గారి నిర్యాణమునకు కరీంనగరము పస్త్రోక్తిత్తిశాఖ కార్యకర్తల సమావేశ క్షేత్రములో సంతాపసూచకముగా కార్యకర్తలు 21వ తేదీ సాయంత్రం సంతాపసభ జరిపి శ్రీవారి కుటుంబసభ్యులకు హృదయపూర్వక సానుభూతి తెలుపుతూ వారి ఆత్మకు భగవంతుడు శాశ్వత శాంతిని ప్రసాదించుగాతయని ప్రార్థిస్తూ సంతాప తీర్మానము గావించి శ్రద్ధాంజలి సమర్పించారు.

హైదరాబాద్‌లోని నేషనాంథ్రి భాషానిలయ పాలకవర్గం సమావేశమై ఆంధ్రకేసరి శ్రీ ప్రకాశం పంతులుగారి అస్తమయంవల్ల ఆంధ్ర దేశం యావత్తూ ఒక ఉత్తమ రాజకీయ నాయకుని, కవయితను, నమ్మిన కోల్పోయినదని ఆయన ఆంధ్రులకి సర్వస్వర్వత్రా ప్రతిబింబప్రాయమైన వ్యక్తి అని పేర్కొంటూ సంతాప తీర్మానం కావించింది.

బొంబాయిలోని వి. భా. పు పిల్లల కార్మికుల ఆంధ్రకేసరి శ్రీ టి. ప్రకాశం పంతులుగారి మరణ వార్త తెలియగానే 21వ తేదీన హాస్టలులోనేకరి. ఈ సందర్భములో సంతాపసభ శ్రీ అవారి బ్రదిశాఖ గారి అధ్యక్షతలో జరుపబడెను. పంతులుగారి ఆత్మశాంతికై ప్రార్థన చేయబడెను.

మధిరయందు భారత దేశ స్వాతంత్ర్య సాధనలలో పోటీయై స్వరాజ్య రథము నడిపిన ధీరుడును, తెలుగు వారందరిని వికసుచేసి విశాలాంధ్ర నిర్మించుటలో తనయాశక్తి కొద్దీ విని యోగించిన ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు తన తనయులను, బంధు మిత్రులను, తన శిష్యకోటిని వదలి హైదరాబాద్ నందు పరమపదించి అందరి హృదయములను శోకములు పరచినారని పేర్కొంటూ శ్రీ వారి ఆత్మశాంతికి భగవంతుని ప్రార్థించుచూ పర్తక సంఘము తీర్మానము చేసింది.

విజయవాడలో ఆంధ్ర ప్రదేశ్ ఆయుర్వేద మహామండలి సభ్యులు సంతాపసభ జరుపుతూ ఆంధ్రకేసరికి శ్రద్ధాంజలి ఘటించారు. ప్రధాన కార్యదర్శి శ్రీ కవిరాజ్ మోహన్ మాట్లాడుతూ "శ్రీ పంతులుగారు ఆయుర్వేదాభివృద్ధికై నిపుణుల కమిటీని యేర్పరచుటకు 1954 ఫిబ్రవరి 4వ తేదీన కర్నూలు ప్రభుత్వ భవనములో సంప్రదింపులు జరిగినప్పుడు గ్రామాల్లో ఆయుర్వేద వైద్యులపై జాతిక గాధాధికారమును హర్షించి తగియున్నదని, నేడు ఆంధ్ర ప్రదేశ్‌లో ఆయుర్వేదాభివృద్ధికి యే కార్యక్రమము నాశ్రయించుచున్నదంటే దానికి పునాదులు వేసినవారు శ్రీ ప్రకాశం పంతులుగారేనని ఆంధ్ర ప్రదేశ్‌లోని ఆయుర్వేద వైద్యులు శ్రీ వారికి కృతజ్ఞులని అన్నారు.

గాంధేయులని ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు స్వర్గస్థులైనందుకు సంతాప తీర్మానం చేసింది. ప్రకాశాయనమహా, ప్రఖ్యాత న్యాయవాదిగా, గొప్ప పత్రికాసంపాదకుడుగా ఆంధ్రకేసరి శ్రీ ప్రకాశం పంతులుగారు చిరస్మరణీయులు. ఆయన ధైర్యోత్సాహములు, శ్రద్ధ, త్యాగము అందరకూ ఆదర్శ మనదగినవి అని తంతు పేర్కొనబడినది.

నల్గొండలోని గాంధీ పార్కులో జిల్లాపౌరుల బహిరంగసభ జరిపి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం గారి అస్తమయమునట్ల సానుభూతి ప్రకటించిరి.

జిల్లా కాంగ్రెసు కమిటి కార్యదర్శి శ్రీ కె. వెంకట్రాంరావు పంతులవారి గుణగణాలను, దివిత చరిత్రను క్లుప్తముగ వర్ణించుచు ప్రసంగించిరి. సభికులందరు రెండు నిముషములు పాటు మౌనంగా నిలుబడి పంతులుగారి ఆత్మకు శాంతికై పరమేశ్వరుని ప్రార్థించిరి.

చిర్కుడపల్లి (హైదరాబాద్) లోని కోనసీమ్రాంధ్ర సంఘం తరపున హిందూ దేశ నాయకులలో ప్రథమశ్రేణికి చెందిన ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి అస్తమయం పట్ల సంతాపం వెల్లడించ బడింది. వారు భౌతిక దేహమును విడిచినను ఆంధ్రుల అందరి హృదయములలోను ఎల్లప్పుడూ ప్రకాశిస్తూనే ఉందురని వారి ఆత్మకు శాంతి కలుగుగాక అని భగవంతుని ప్రార్థించ నైనది.

భువనగిరి యువజన గ్రంథాలయములో ఆంధ్రకేసరి మరణ వార్త విన్నంతనే సంతాపసభ జరిగినది. శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు గారి ధైర్య సాహసములు వర్ణాతీతములు. వారి రాజకీయ చైతన్యములు చెప్ప నలవికానివి జీవితాంతము వరకు రాజకీయ రంగమున మేటి నాయకుడై ఆంధ్రులంకే శక్తిని ధార పోసిన వ్యక్తి అని పేర్కొనబడింది.

నూర్యాపేటలో హిందీ ప్రేమి మండలి ఆధ్వర్యాన సమస్త హిందీ పరీక్షలకు పాల్గొన్న ప్రకటించబడింది. కీర్తి శేషులైన ప్రకాశం పంతులుగారి జీవిత విశేషాలను గురించి విద్యార్థులకు హిందీ ప్రచారకులు శ్రీ గుంటూపల్లి రామలింగేశ్వరం ఉపన్యసించారు. పంతులుగారు ఆంధ్ర రాష్ట్ర హిందీ ప్రచారసంఘం మాజీ అధ్యక్షులన్న సంగతి పాఠకులకు సుపరిచితమే.

పంతులుగారి మరణమునట్ల సంతాప సూచకముగా దుకాణములన్నీ మూయబడినవి. సాయంకాలము మార్కెటింగు కమిటీ, నగర కాంగ్రెసు కమిటీల అధ్యక్షులు శ్రీ చకిలం రంగారావుగారి అధ్యక్షతన సంతాపసభ జరిగింది. డాక్టరు శర్మ, డాక్టరు వెంకయ్య, గుంటూపల్లి రామలింగేశ్వరం, వి. నరసింహారెడ్డి ఎం. ఎల్. ఎ. గార్లు మాట్లాడినారు. పిల్లుట, సంతాప తీర్మానము చదువబడి సభ ముగిసినది.

శ్రీ పొట్టి శ్రీరాములు పేరాడ కంఠి ఆశ్చర్యమున విజయవాడ సామూరంగం చౌక్‌లో శిఖాగోల్లి వెంకటేశ్వర్లు నేతృత్వంలో ఉత్తరాంధ్ర ఉద్యమకారులు, దేశనాయకులు, మహా త్యాగధనులు అయిన ఆంధ్రకేసరి పినరంగమంత్రైన సందర్భమున సానుభూతిసభ జరిగెను. పట్టణ మందంకట హర్తాల్ జరిగినది. శ్రీ మల్లెల శ్రీ రామమూర్తి, పేరూరి రాధాకృష్ణమూర్తి, ఉన్నవ రాజగోపాల కృష్ణయ్య, గర్రె సత్యనారాయణ నేతృత్వంలో శ్రీ ప్రకాశం పంతులుగారి జీవిత విశేషములను గురించి ఉపన్యసించిరి.

హైదరాబాద్ కార్పొరేషన్ ప్రత్యేక సమావేశం

ఈనెల 31న గోవధనిషేధం మీద చర్చ

హైదరాబాద్, మే 24

మున్సిపల్ సరిహద్దుల్లో గోవధనిషేధానికి సంబంధించిన తీర్మానాన్ని చర్చించేందుకు హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక సమావేశం మే 31న జరుగనుంది. ఈ సమావేశం ఏర్పాటును 18 మంది కార్పొరేటర్లు ఒకదరఖాస్తులో కోరారు.

దరఖాస్తు పంపినవారు: సయ్యద్ అలీ హుస్సేన్, మహమ్మద్ జేబ, రంజిత్ సింగ్, పోకర్నల్ లక్ష్మా, పి. రామస్వామి, బి. కాపురెడ్డి, ఆర్. అంజయ్య, కాశీరాం, పి. శ్రీనివాసరావు, టి. నారాయణరెడ్డి, మారి కిషన్‌కిశర్మ, డి. సత్యనారాయణ శాస్త్రి, పి. వసంతులు, ప్రకాశ్ సంగ్రాం, ఎం. ఈశ్వరయ్య, మహేంద్రజీ, శ్రీనివాస్, పి. సత్యనారాయణ.

రెవిన్యూ మంత్రి పర్యటన

హైదరాబాద్, మే 24

రెవిన్యూ మంత్రి శ్రీ కళాపెంకట రావు 22వ తేదీన అనంతపురం జిల్లాలో ఆంధ్ర పెన్షనర్ల సంఘం నిర్వహించిన తరువాత 24వ తేదీ ఉదయం బయలుదేరి గుత్తి వెళ్ళి, గుత్తి నుంచి ఆదోనివెళ్ళి అక్కడినుంచి ఆ రాత్రికి కారులో కర్నూలు చేరుతారు. 25వ తేదీ మధ్యాహ్నం కర్నూలునుంచి బయలుదేరి అర్ధరాత్రి 8 గం. లకి సికింద్రాబాద్ చేరుకుంటారు.

ఆంధ్రకేసరి స్మారక చిహ్నం

ముఖ్యమంత్రి అధ్యక్షుడుగా ముగ్గురు సభ్యుల కమిటీ ఏర్పాటు

అనంతపురం, మే 24

ఎ-పి-సి-సి-వర్కింగ్ కమిటీ నిన్న సమావేశమై ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశంగారి స్మారకచిహ్నాన్ని నెలకొల్పుటానికి ముఖ్యమంత్రి సంజీవ రెడ్డి చైర్మన్‌గా ముగ్గురు సభ్యుల సంఘాన్ని ఏర్పాటు చేసింది. మిగిలిన ఇద్దరు సభ్యులూ ఆంధ్ర, తెలంగాణాల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు శ్రీ మూళల నరోత్తమరెడ్డిగార్లు.

సభా ప్రారంభమున ఆంధ్రకేసరి ఆకస్మిక మృతికి సంతాపము తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతి తెలుపుతూ వ్యక్తులు గారవార్థము రెండు నిమిషముల మౌనమును పాటించిరి.

ఎగువసభ సమస్య

ఇంకా తేలలేదని శ్రీ పాయ్

హైదరాబాద్, మే 24

ఆంధ్రప్రదేశ్ ఎగువసభకు సంబంధించిన తమ సూచనను కేంద్రమంత్రి ఇంకా జవాబు రాలేదనీగాని ఎగువసభలో ఎంతమంది ఉండాలో ఇంకా తేల్చబడలేదని చీఫ్ సెక్రటరీ శ్రీ పాయ్ తెలిపారు.

రాష్ట్రంలో ప్లానింగ్ అభివృద్ధి వ్యవహారాలను చర్చించడానికి మంత్రిమండలి సర్దం 27వ తేదీన సమావేశ మౌతుందనుకూడా ఆయన అన్నారు.

కోటగిరి గ్రామ పంచాయతీ కమిటీ

నిజామాబాదు, మే 24

కోటగిరి గ్రామ పంచాయతీ కమిటీ గౌరవ కార్యదర్శి శ్రీ బందన్న మే 19వ విశ్వాస రాహిత్య తీర్మానం అమోదించ బడినందున పదవినుండి తొలగించ బడ్డారు.

నమాజ వికాస కార్యక్రమం

రాష్ట్రాల్లో ప్రయోజనాలు

న్యూఢిల్లీ, మే 24

1957-58 సంవత్సరంలో నమాజ వికాస, జాతీయ వికాస కార్యక్రమాలవల్ల వివిధ రాష్ట్రాలలో నెన్నిన్ని గ్రామాలకు ప్రయోజనాలు కలిగినదీ అని శ్రీ ఎం. పట్టిల్లా అడిగిన ఒక ప్రశ్నకు కేంద్ర సమాజాభివృద్ధి శాఖా మంత్రి శ్రీ ఎస్. కె. డే సమాధానం చెబుతూ రాష్ట్రాల వారీగా క్రింది వివరాలను ఇలా తెలియ చేశారు-

ఆంధ్ర ప్రదేశ్: 65000, 42.1 లక్షలు; కేరళ: 2100, 11.0; పంజాబు: 7900, 48.9; బొంబాయి: 6700, 61.2, కేరళ: 2000, 13.2; మధ్య ప్రదేశ్: 7200, 43.5; పెప్సు రాష్ట్రం: 4300, 28.3; మైసూరు: 3500, 23.1; మద్రాసు: 5000, 32.6; పంజాబు: 3500, 23.1; రాజస్థాన్: 2700, 17.34; ఉత్తర ప్రదేశ్: 14800, 97.8; పశ్చిమ బెంగాలు: 4200, 27.7; జమ్ము-కాశ్మీర్: 10000, 6.6; ఢిల్లీ: 100, 0.7; హిమాచల్ ప్రదేశ్: 200, 1.3; మణిపూర్ 200, 0.9; త్రిపుర: 200, 0.9; ఈశాన్య సరిహద్దు ప్రాంతం: 120, 0.4; అండమాన్ నికోబార్ దీవులు: 92, 0.3 లక్షలు. ప్రతి రాష్ట్రం విషయంలో మొదటి సంఖ్య గ్రామాలకు రెండో సంఖ్య లక్షల్లో జనాభాను తెలుపును.

ఆంధ్రకేసరి అస్థి నిమజ్జనోత్సవం

మే 29వ తేదీన

హైదరాబాదు, మే 24

ఆంధ్రకేసరి శ్రీ ప్రకాశం పంతులుగారి అస్థి నిమజ్జనోత్సవం అధికారికంగా మే 29వ జరుపబడుతుందని ఇలేఖనలలో సూట్లూరుతూ చీఫ్ సెక్రటరీ శ్రీ ఎం. పురుషోత్తమ పాయి తెలిపారు.

ప్రస్తుతానికి అస్థి కలశ రాజమండ్రి వద్ద గోదావరిలోను, కొణవాడ వద్ద కృష్ణలోను, కర్నూలు వద్ద తుంగభద్రలోను, హైదరాబాదు వద్ద సంగం లోను, విశాఖపట్టణం వద్ద సముద్రంలోను కలుపబడుతాయి.

ఐ. పి. ఎస్. ఫలితాలు

న్యూఢిల్లీ, మే 24

గత సెప్టెంబరు, అక్టోబరు నెలలలో యూనియన్ పబ్లిక్ సర్వీసు కమీషను వారు ఏర్పాటు చేసిన ఇండియన్ పోలీసు సర్వీసు పరీక్షలలో ఉత్తీర్ణులైన మొదటి 175 స్థానాలనూ పొందినవారి పేర్లు అధికార రీత్యా ప్రకటించ బడ్డాయి.

ఇండియన్ ఎడ్మినిస్ట్రేటివ్ సర్వీసు, ఇండియన్ ఫారిన్ సర్వీసు పరీక్షలలోకూడా ఉత్తీర్ణులైన కొంత మంది పేర్లు ఇందులో ఉన్నాయి.

ఖాళీలను బట్టి వీరికి ఉద్యోగాలియ్యబడతాయి. ఇప్పటివున్న ఖాళీల సంఖ్య 555 ఇది తగినంత మారకపోవు.

ఇండియన్ పోలీసు సర్వీసు పరీక్షలలో మొదటి 175 స్థానాలను పొందిన వారిలో 31 మంది తెలుగు అభ్యర్థులు ఉన్నారు.

వారి పేర్లు ఇవి:-

పి. మురారి, కరంగల్పాటి జితేంద్ర మోహనశాస్త్రి, పాలూరి వర వెంకట భాస్కరరావు, పి. కోటేశ్వరరావు, పి. రామ సుబ్బారెడ్డి, పాలకోడేటి జగన్మోహన్, కొద్దం ప్రభాకరరావు, అన్నవరపు రామారావు, కంభంపాటి సూర్యనారాయణశాస్త్రి, వి-పి- మనూర స్వామి, పాలూరి వెంకటలక్ష్మి, వరకింపాటి రామకృష్ణరావు, పూడి నారాయణ్.

సెంట్రల్ సర్వీసు పరీక్షా ఫలితాలు

సెంట్రల్ సర్వీసెస్ పరీక్షలలో ఉత్తీర్ణులైన మొదటి 316 స్థానాలను పొందినవారి పేర్లుకూడా అధికార రీత్యా విడుదలచేయబడ్డాయి.

ఇండియన్ ఎడ్మినిస్ట్రేటివ్ సర్వీసు, ఇండియన్ ఫారిన్ సర్వీసు పరీక్షలలో ఉత్తీర్ణులైనారని ఇదివరలో ప్రకటించ బడిన కొంతమంది అభ్యర్థులపేర్లుకూడా ఇలా జాబితాలోచేరి ఉన్నాయి.

ఇప్పటి ఖాళీల సంఖ్య 205.

సెంట్రల్ సర్వీసెస్ పరీక్షలలో ఉత్తీర్ణులైన తెలుగు అభ్యర్థుల పేర్లు క్రింద పొందుపరచ బడ్డాయి.

నీలంరాజు రాజారావు, అరాకమూడి రంగారావు, పి. మూరారి, పిడతల నీలకంఠ, వి. రామసుబ్బారెడ్డి, పాలూరి వరవెంకట భాస్కరరావు, కంసాల పుడుపు శ్రీధరరావు, పాలకోడేటి జగన్మోహన్, అన్నవరపు రామారావు, కాట్లూరి వినయకప్రసాదరావు, కంభంపాటి సూర్యనారాయణశాస్త్రి, వి-వి- మనూర స్వామి, పాలూరి వెంకటలక్ష్మి, వరకింపాటి రామకృష్ణరావు, పూడి నారాయణ్.

జనరల్ సీట్లకు ఎన్నికైన రిజర్వుడ్ అభ్యర్థులు

లోకసభలో ప్రస్తావన

న్యూఢిల్లీ, మే 24

జనరల్ ఎన్నికలందు బదులుగా పార్లమెంటరీ, 13 అసెంబ్లీ స్థానాలందు జనరల్ సీట్లకు రిజర్వుడ్ అభ్యర్థులు గెలుపొందారని యీ విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవలసిన అవసరం ప్రభుత్వానికి కలిగిందనేదని న్యాయశాఖా మంత్రి శ్రీ ఎ. కె. సేన్ యీ నెల లోకసభలో వ్రాతపూర్వక సమాధానమిస్తూ తెలిపారు.

ఇండియా - పాకిస్థాన్ సరిహద్దులో దొంగరవాణా నిరోధించడానికి ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటున్నదని శ్రీ బి. ఆర్ భగత్ మరో ప్రశ్నకు వ్రాత పూర్వకంగా జవాబిచ్చారు.

సరసం శివరెడ్డిగారి మృతి

హైదరాబాద్, మే 24

సంఘసేవా పరాయణులను శ్రీ సరసంశివరెడ్డిగారు ఉస్మానియా హాస్పిటల్‌లో యీ నెల 22వ తేదీ మధ్యాహ్నం తమ 76వ యేట హార్ట్ అటాక్‌తో ప్రాణత్యాగం చేసినారు. వారు 20 సంవత్సరములు కంట్రాక్టరుగా పనిచేసి గత 15 సంవత్సరములనుండి విశ్రాంతి తీసుకొనుచుండిరి. విశ్రాంతి దశలో వీరు అనేక ప్రజాహిత కార్యములందు పాల్గొనుచుండిరి. వీరు ముఖ్యముగా అలియాబాద్ యందు రెడ్డి జనసంఘము స్థాపించిరి. సంఘమునకు ఒక పెద్ద భవనము వీరి కృషివలన లభించినది.

పన్ను హెచ్చింపుకు మరికొందరి విమర్శ

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో

న్యూఢిల్లీ, మే 23

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నేడు సమావేశమైనప్పుడు సిమెంటు, దగ్గరు, అగ్గిపెట్టెలు, కేరోసిన్, కాఫీలపై పన్నులు హెచ్చించినందుకు పోస్టల్ రేట్లు హెచ్చింపుక తలుపుకు సభ్యులు విమర్శించారు. కిరసనాయిలు విషయంలోనే పన్ను హెచ్చింపును సమర్థించుకొని ఇప్పుడు కొత్తగా పన్నులు వేయవలసినందుగా కొందరు సభ్యులు అర్థిక మంత్రిని కోరారు.

పార్టీ మే 25 వ తేదీన కలిగి సమావేశమైనప్పుడు ఆర్థిక మంత్రి పన్నుల ప్రతిపాదనలపై వచ్చిన విమర్శలకు జవాబిస్తూ ప్రధాని నెహ్రూ టి. టి. కృష్ణమాచారి ప్రసంగిస్తారు.

డాంగేవద్ద రు. 300 అపహరణ

న్యూఢిల్లీ, మే 24

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రముఖుడు పార్లమెంటులోని కమ్యూనిస్టు గ్రూపు నాయకుడునగు శ్రీ ఎస్. ఎ. డాంగే పార్టీ పార్లమెంటరీ కార్యాలయంలోని తన గదిలో ఉండగా ఎవరో అగంతుక చేతిలో 300 రు- అపహరించారు.

డాంగే పనిచేసుకుంటుండగా ఎవరో పి. డబ్ల్యు. డి. ఎలక్ట్రీషియను నని చెప్పివచ్చి గదిలో పరిశీలించడం ప్రారంభించారు.

కొంతసేపట్లో డాంగే ముఖం కడుగుకోడానికి వెళ్లారు. తిరిగివచ్చి చూసుకునేసరికి డబ్బు మాయ!

ఆయన జీవితం స్ఫూర్తిదాయకమైనది

చుండి జగన్నాథం సంతాప ప్రకటన

హైదరాబాద్, మే 24

సర్వోదయ కార్యకర్త శ్రీ చుండి జగన్నాథం ప్రకాశంగారి నిర్యాణం పట్ల తన తీవ్ర సంతాపాన్ని వెల్లడిస్తూ ఆయన లేనిలోటు తీర్చరానిదన్నారు. అయినా ఆయన అజరామరమని అని చరిత్రలో సుప్రతిష్ఠితం కాదగిన ఆయన జీవితం దేశపునర్నిర్మాణ కృషిలో ఒక పవిత్ర స్ఫూర్తిదాయకం కావాలని ప్రస్తుతంఉన్న క్లిష్ట వాతావరణంలో యిది ఎంతో అవశ్యక విషయమని జగన్నాథం పేర్కొన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ సెక్రటేరియట్ ఎస్-టి.ఓ.ల అసోసియేషన్ కూడా నిన్న సాయంత్రం సమావేశమై ప్రకాశంగారి మరణానికి సంతాపాన్ని వెల్లడిస్తూ తీర్మానం కావించింది. ప్రకాశంగారు ఉద్యోగులపక్ష పక్షపాతియని తీర్మానంలో పేర్కొనబడింది.

కిషి-నెహ్రూ చర్చలు

న్యూఢిల్లీ, మే 24

భారత ప్రధానమంత్రితోజపాన్ ప్రధాని నొబుసుకే కిషి యీ ఉదయం 11 గంటకు జాదాపు 80 నిముషాలసేపు చర్చలు జరిపారు. పార్లమెంటు భవనంలోని ప్రధాని నెహ్రూ గదిలోనే యీ చర్చలు జరిగాయి.

జపాన్ ప్రభుత్వంతరపున ప్రధాని కిషి జపాన్ రాయబారి కీజిరాయ్ యోషిదా, దుబాషీ, భారత ప్రభుత్వం తరపున ప్రధానినెహ్రూ, విదేశాంగ కార్యదర్శి ప్రధాన కార్యదర్శి రామేశ్వర్ నాథ్, కార్యదర్శి ఎస్. దత్ హాజరయ్యారు.

కిషి పర్యటనప్పుడు రక్షణ మంత్రి కృష్ణమీనన్ నెహ్రూతోపాటు ఉన్నారు. నెహ్రూ శ్రీ మీనన్‌ను కిషికి పరిచయం చేశారు. అనంతరం మీనన్ వెళ్ళిపోయారు.

మార్కండేయాలయం

కాశీబాద్, మే 24

ఆంధ్ర ప్రదేశ్ దేవస్థానాల కమీషనర్ శ్రీ కాంచాలక్ష్మణ్ జూన్ 17 వ తేదీన కాశీబాదలో మార్కండేయాలయానికి ప్రారంభోత్సవం జరుపుతారు.

హేవళంబి సం॥ వైశాఖ బు॥ ఏకాదశి
సా. 5-27 రేవ. పూర్తి.
సా. వ. 6-31 మొ; 8-14 వరకు.
సర్వేషాం అపర ఏకాదశీ.
శాలివాహనశకం తేదీ: (4-3-1879)

నాదొక వర్గపోరాటం

వర్గపోరాటం కావలెను, తదుపరి ఆశయం సిద్ధిస్తుందని కమ్యూనిస్టులంటారు. కాని నాదొక వర్గపోరాటం వున్నది, గమనించారా? ఉదారులు. పిసినారులు అనేవి నా వర్గాలు.

—వినోబా.

గోలకొండ పత్రిక
ఫోన్. నెం. 3280
1957 మే 25
శనివారము

ఉత్తమ గ్రంథ ప్రకటన

ఈ మధ్య కొంత కాలమునుండి దేశములో పఠనాసక్తి సన్నగిల్లుచున్నట్లు కనుపించుచున్నది. కళాశాలలలో విద్యార్థులు పాఠ్యేతర గ్రంథాలు చదువుట దిన దినము తగ్గిపోవుచున్నదని తెలియుచున్నది. కళాశాల విద్యార్థుల విజ్ఞాన ప్రమాణము దిగజారిపోవుటకు గల కారణాలలో గ్రంథపఠనాసక్తి లేకపోవుట గూడ ఒక కారణమని చెప్పవచ్చును. ఈనాడు మన యిండ్లలో భారత, రామాయణాది ఉద్గ్రంథాలు కనుపించుటలేదు. ఎక్కడనో ఒకచోట కనుపించినప్పటికిని, వానిని పఠించు స్త్రీ, పురుషులు చాల తక్కువ. డిటెక్టివ్ కథలవంటివి యేవో కొన్నింటిని పఠించువారే మన పాఠకులలో హెచ్చుగా కనుపించుచున్నారు. అందుచేత గ్రంథ పఠనాసక్తి దేశములో వ్యాపించుట మిక్కిలి అవసరమై యున్నది.

ఈనాడు మన దేశమున విశేషించి మన రాష్ట్రము నగల పుస్తక విక్రయశాలలను పరిశీలించినప్పుడు వానిలో మనకు కనుపించునవి నూటికి తొంబది పాళ్ళు పాఠ్యగ్రంథాలు మాత్రమే. పాఠ్యేతర ఉత్తమగ్రంథాలు కావలసినచో ముఖ్య నగరాలలో నే వానిని సంపాదించుటకు సకల బాధలు పడవలసి వచ్చుచున్నదనగా, గ్రామ ప్రాంతాల సంగతి చెప్పవలసిన అవసరములేదు. ఇది చాల శోచనీయమైన పరిస్థితి. రెండు దశాబ్దాల క్రిందటి వరకు యే పుస్తక విక్రయశాలకు వెళ్ళినప్పటికిని అందులో గ్రంథాలయాలకు కావలసిన ఉత్తమ గ్రంథజాలము దొరకుచుండెడిది. అనాటి పరిస్థితితో యీనాటి పరిస్థితిని పోల్చినప్పుడు దేశములో గ్రంథ పఠనాసక్తి యెంత తగ్గిపోయినదో స్పష్టము కాగలదు.

గడచిన దశాబ్దములో దేశ పరిస్థితులు సంపూర్ణముగా మారిపోయినవి; మహోజ్వలమైన చరిత్ర నిర్మాణము జరిగినది. ఇందుకు అనుగుణముగా దేశము విజ్ఞానవంతముకూడ కావలసియున్నది. నవభారత నిర్మాణ మహాకృషిలో దేశములో విజ్ఞాన ప్రచారముగావించు కార్యక్రమము చాల ప్రధానమైనది. ఈ విజ్ఞాన ప్రచారానికి ఉపయుక్తములగు సాధనాలలో పుస్తకాలు ముఖ్యమైనవి. నేటి పరిస్థితులలో ఉత్తమ వాఙ్మయము చక్కగా ముద్రితమై సరసమైన ధరలకు అందజేయబడుట అవసరము

ఈ ఆశయముతో దక్షిణదేశ భాషలయందు చౌకధరకు ఉత్తమ గ్రంథాలను ప్రకటించుటకొరకు దాక్షిణాత్య భాషల బుక్ ట్రస్టు ఒకటి నెలకొల్పబడినది. ఈ సంస్థ పక్షాన దాక్షిణాత్య భాషలలో మంచి గ్రంథాలు సరసమైన ధరలకు అందజేయు కార్యక్రమము ప్రారంభమైనది. ఇది యితర వాఙ్మయ సంస్థలకు మార్గదర్శకమైన కార్యక్రమము. నాలుగురోజులక్రింద బుక్ ట్రస్టు వారు ప్రకటించిన గ్రంథాల ఆవిష్కరణోత్సవము జరిగినది. ఈ ఆవిష్కరణ సభలో శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారిగారు చేసిన ప్రసంగము ప్రబోధకరముగా నున్నది. తమ ప్రసంగములో వారి సహజధోరణి ననుసరించి, గ్రంథ ప్రకటననుగూర్చి విలువగల సూచనలను గావించి యున్నారు. ఈ సూచనలు అనుసరించదగినవిగానున్నవి. ఈ సందర్భమున శ్రీ రాజగోపాలాచారి గారు తమ ప్రసంగములో పెద్ద యెత్తున ఉత్తమ గ్రంథాలను సరసమైన ధరలకు వివిధ భాషలలో ప్రకటించుటకొరకు ప్రచురణ కర్తలకు ప్రభుత్వము కావలసిన కాగితమును అసలు ధరకు సరఫరా చేయవలెనని సూచించి యున్నారు. ఈ సూచననుగూర్చి ప్రభుత్వము ఆలోచించి, అనుకూల నిర్ణయము చేయగలదని ఆశించుచున్నాము.

18 వ వారము
విజయా వారి
"మాయా బజార్"
(తెలుగు)

ఎం. టి. రామారావు,
ఎ. నాగేశ్వరరావు,
రేలంగి,
సి. ఎస్. ఆర్,
సావిత్రి,
మరియు సూర్యకాంతం.
సాగర్ హైదరాబాద

హైదరాబాద్ పురపాలక సంఘం

హైదరాబాద్ పురపాలక సంఘం యొక్క ప్రత్యేక సమావేశము 1957 సం॥ మే 31 వ తేది (శుక్రవారము) సా॥ 5-0 గంటలకు దారుల్ షఫా పురపాలక సంఘ హాలులో ఈ క్రింది హంశము చర్చించుటకుగాను సమావేశమగును.

పురపాలక సంఘ సరిహద్దులలో గోహత్యను ఆపుదలచేయుటకు పురపాలకసంఘ నభ్యుల తీర్మానము.

నం॥ ప్రేమ్ చంద్

పురపాలక సంఘ కార్యదర్శి.

జెమ్స్ కట్టర్

చీడ, తామర, గజ్జి మొదలగు చర్మ వ్యాధులను పోగొట్టును.

క్వీన్స్ గైప్ వాటర్

బిడ్డలను ఆరోగ్యముగాను దృఢముగాను ఉంచును.

స్టాకిస్టులు:- (1) పూరణ్ చంద్ రజ్ భోడ్ దాస్ అండ్ సన్స్ గుల్జార్ హౌజ్ హైదరాబాద్.
(2) యల్. చిమన్ లాల్, మహబూబ్ గంజ్ హైదరాబాద్.

వివాహములకు

కొత్తస్టాకు ప్రత్యేకముగా తెప్పించబడినది.

సిల్క్, జార్జెట్, క్రేప్, బనారస్, పెంకుపూరు, కంచి, నంటూరు, గద్వాల మరియు అన్ని గ్రామములు చీరలు- దయచేసి ఎల్లప్పుడూ రాగోరుచున్నాము.

శ్రీలక్ష్మీ నర్సిములు

బట్టల దుకాణం

సుల్తాన్ బజార్, (ఫోన్: 4907) హైదరాబాద్ - (ఆం-ప్ర)

A. A.

ఈ.సం.సీ.ల

7 వ మహత్తర వారం

సిప్పి ఫిలిమ్స్ వారి

"మిస్టర్ - X"

తారలు: అశోక్ కుమార్, నళినీజయవంత్, ప్రాణ్,

ప్యాలెస్ సిటి

హాయిద్రాబాదు. రాయ్‌చూర్.

Trupix (బి అండ్ సి)

8 వ మహత్తర వారం

గురుదత్ వారి 'ప్యాస'

తారలు: గురుదత్, మాలాసిన్హా, కుంకుమ్, రహూమా, వహీదారహూమా, జానీవాకర్.

దర్శకత్వం: గురుదత్.

సంగీతం:- యస్. డి. బర్మన్.

జమ్ అండ్ అజంతా

హైదరాబాదు. సికింద్రాబాదు.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

(Trupix) కూకమ్ పిక్చర్స్ విడుదల.

రేడియో

హైదరాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)

ఆదివారం, మే 26

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), 7-00 తె-వా, 7-15 కర్ణాటకసంగీతకచేరీ 7-30 వి-వి విశేష: గీతావళి, 7-45 క-వా, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 సుగమ్ సంగీత్ సమారోహ్ 9-00 ఆకాశవాణి - పిల్లల కార్యక్రమము (ఉర్దూ), 9-45 నేటి విశేష కార్యక్రమము అంతిమ అజ్ఞాతం హాస్యరచన: బుచ్చిబాబు, 10-15 వి రాగ సంగీతం (భ). 10 20 భజన్, 10-30 ఎ. మృదాశ్రీ, 11-00 వి-వి పాటనికర్: రాగదేశ్, 11-30 వ్రసార సమాప్తి.

మ॥ 12 30 సుగమ్ సంగీత్ సమారోహ్, 12-50 గం వా, 1-00 మహాబలిలో కార్యక్రమము, 1-45 వి రాగ సంగీతం (భ), 1-50 తె-వా, 2-00 సుగమ్ సంగీత్ సమారోహ్, 2-10 బాలవినోదం ఫూస్సీ గ్రీ శ్రీ కాయ రూపకము, బృందగానం పొట్టిశాన హైదరాబాద్ (ప్రయాణం రూపకం, మీ కథలా, అవీ, 3-00 వ్రసార సమాప్తి.

సా॥ 5-00 సుగమ్ సంగీత్ సమారోహ్, 6-00 స్థానిక వ్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గాత్ర సంగీతం, 6-30 గ్రామ గీత జ్ఞానానంద వళ పీఠిగానాటకం, 7-00 తె-వా, 7-15 గ్రామగీతం, గీతావళి: వి-వి విశేష, వాతావరణ సూచన, 7-30 వి-వి పాటనికర్: రాగయమన్ కల్యాణ్ తుమ్రీఖమాజ్, 8 30 ఢిల్లీ వరలు, 8-45 కరీమ్ ఉస్సా ఖాన్, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9.30 రచనయి ఏక్ మహాకావ్యం! చర్చ, 9-45 హిందూస్థానీ గాత్రసంగీతం, 10-00 నేడాంత వీక్షణలు సంగీతరూపక నిర్వహణ: ఎమ్- తె- రావు, 10-30 వ్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభోదయం 6-35 వ్రసార విశేషాలు, 6 40 భక్తిరంజని (ఎ.భ), 7-00 (తె-వా), 7-15 సుగమ్ సంగీత్ సమారోహ్ 7-45 సంగీత శిక్షణ 8-00 (ఆం-వా), 8 15 గీత సుధారి [భ], 8 30 సుప్రభాతమ్ 8-45 వ్రసార సమాప్తి.

మ॥ 1-00 సుగమ్ సంగీత్ సమారోహ్ 1-30 గానసుధ (భ), 1-40 (హిం-వా), 1-50 (తె-వా), 2 00 సుగమ్ సంగీత్ (ఎ.భ), 2-15 బాల బోధం (హైదరాబాదు నుండి రిలే) 3 00 వ్రసార సమాప్తి.

సా॥ 5-30 సుద్దులపల్లి లక్ష్మీకర సింహశాస్త్రి 6-00 స్థానిక వ్రకటనలు, వాతావరణం 6-05 ప్రాంతీయ వార్తలు, 6 15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 (తె-వా), 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 గీతావళి: ఎస్. వేదవతీదేవి, ఎ. హనుమన్మహారి 7-45 రోగిరోగ- కౌర్ నిగాన్ నాటిక (హిందీ) 8 00 సుద్దులపల్లి లక్ష్మీకరసింహశాస్త్రి 8-30 ఢిల్లీంలో 8-45 ఫిల్మ్ గీతాలు (భ), 9-00 ఆం-వా, 9-15 గీతావళి: ఎస్. వేదవతీదేవి, ఎ. హనుమన్మహారి 9 30 రచనయి, విని మహాకావ్యం తర్జ (హైదరాబాదు నుండి రిలే) 9 45 సుగమ్ సంగీత్ సమారోహ్ 10-45 వ్రసార సమాప్తి.

పండేబంగారుధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.

సిద్దంబర్ బజార్

టెలిఫోన్ నం.4890.

హైదరాబాదు, మే 24

బంగారం	109-0-0
అశోకచక్ర	109 8-0
నవరత్న	71-8-0
బండి 100 తు-	190-0-0
చిల్లర తు-	1 8- 1-15-0

భూగర్భంలోని ఉష్ణ జలాలు

విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు కొత్త కీలకం

మాస్కో, మే 24

భూగర్భంలోని ఉష్ణజలాలూ, ఆవిరి సాయంతో పనిచేసే మొట్ట మొదటి విద్యుత్ కేంద్ర నిర్మాణానికి సోవియట్ దేశంలో సన్నాహాలు జరుగుతున్నాయి. అతి కమ్చట్కా దక్షిణభాగం చివరన ఉష్ణజలాలు ఎక్కువగా ఉన్న ప్రాంతంలో నిర్మింప బడుతుంది. ఈ జలాలు ఉష్ణోగ్రత 1000 సెంటిగ్రేడ్ వుంటుంది. 3000 వరకూ ఉష్ణోగ్రతా, ఎక్కువ శక్తిని గల నీరు లభించాలంటే 600 మీటర్ల లోతు త్రవ్వితీయవడం అవసరం. ఈ నిర్మాణానికి సంబంధించిన విద్యుత్ కేంద్రం ఇంధన, జలశక్తి విద్యుత్ కేంద్రాల కంటె చవకగా విద్యుచ్ఛక్తినుత్పత్తి చేస్తుంది. అతి ఉత్పత్తి చేసే విద్యుచ్ఛక్తి ఖరీదు, జలవిద్యుత్ కేంద్రాలలో ఉత్పత్తి చేసే విద్యుచ్ఛక్తికంటె సుమారు 75 వంతులు ఇంధనశక్తి విద్యుత్ కేంద్రాల విద్యుచ్ఛక్తికంటె సుమారు 90 వంతులు తక్కువవుతుంది. ఈ విద్యుత్ కేంద్రం సమీపంలోని నివాస ప్రాంతాలకూ, పరిశ్రమలకు విద్యుచ్ఛక్తిని, వేడి మిని సప్లయి చేస్తుంది.

మాస్కో యువజనోత్సవానికి యువకుల ఎన్నిక

హైదరాబాదు, మే 24

మే 28 నుండి జూన్ 11 వరకూ మాస్కోలో జరిగే అరవ ప్రపంచ యువజనోత్సవానికి ప్రతినిధులుగా వెళ్లడానికి తన యువకుల్ని ఎంపికోవడానికిగాను కాసనవ్ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు అధ్యక్షతలో మే 26 న యువజనుల సమావేశం జరుగుతుంది.

మానుకోటకు నీటి సప్లయి స్కీము

వెంటనే సర్వేపూర్తిచేయించి ప్రారంభించాలని అభ్యర్థన

(సూ. వి)

మానుకోట, మే 24

మానుకోటలో ఈ సంవత్సరము ఎండలు తీవ్రముగా వున్నవి. ఉష్ణోగ్రత 116 డిగ్రీల వరకు హెచ్చినది. గత వారము నుండి మంచినీటి కొరత కూడ విస్తరించింది. 15000 జనాభా గల పట్టణమునకు మంచినీటి బావులు రెండు మాత్రమే కలవు ఈ పరిస్థితి గమనించి ప్రభుత్వము పట్టణమునకు నీటి సప్లయి స్కీము వెంటనే సర్వే చేయుటకు రు. 4000 మంజూరు చేసినట్లు తెలియుచున్నది. ఈ స్కీముకై ప్రజలు 25 శాతం విరాళ మివ్వవలెనని కమిటీ 75 శాతం ఇచ్చుచున్నట్లు తెలియుచున్నది- ప్రజల నుండి విరాళములు ఇప్పటివరకే కొంత వరకు సేకరించబడినవి. ఇక్కడ త్రాగింగ్ ప్లాంట్ స్థాపించి నీటి సప్లయి మరియు విద్యుచ్ఛక్తిని కూడ ఉత్పత్తి చేయవలయునని ఆలోచిస్తున్నారు- అధికారులు కనుకర్యతీసికొనిన ఎడల సంవత్సరాంతం వరకు నీటి సరాయిలు మరియు ఎలక్ట్రిసిటీ కూడ రావచ్చునని ఆశించవచ్చును-

స్టేషను అభివృద్ధి

ఇద్దటి రవాణా ప్రాముఖ్యమును గమనించి రైల్వే అధికారులు స్టేషను లో మరియొక ప్లాట్‌ఫారమును నిర్మించుచున్నారు. దీని నిర్మాణం క్రిందనే ప్రారంభించబడినది- రైల్వే లయిను గ్రామమధ్యమునుండి పోవుచున్నది- కాబట్టి స్టేషనులో రైళ్లు ఆగినప్పుడు ప్రజలకు రాకపోకలకు చాల కష్టముగాను మరియు ప్రమాద కరముగాకూడ వున్నది- ప్రతివంత్సరము ఇద్దరుముగ్గురు రైలు క్రింద పడి చనిపోవుటకూడ జరుగుచున్నది. ముఖ్యముగా రెండు వైపుల పాఠశాలలు వున్నందువలన విద్యార్థులకు ముఖ్యముగా చిన్న పిల్లలకు చాల ప్రమాదముగా వున్నది. ఇందువలన రెండు వైపులకు నడవటకు ఫుట్‌బ్రిడ్జి ఏర్పాటు అవసరమగా వుండునట్లు ఒక బ్రిడ్జి ఎత్తైన అవసరము అని ప్రజలు భావించుచున్నారు- అధికారులు ఈ అవసరమును గుర్తించి ప్రస్తుత లైనుతో పాటు బ్రిడ్జి కూడ నిర్మించవలసి నమ్ముచున్నారు-

మెదకు జిల్లా వేసుమార్పాలి

సంగారెడ్డి టి-సి-సి- తీర్మానం

సంగారెడ్డి, మే 24

సంగారెడ్డి కాంగ్రెస్ కార్యవర్గ సమావేశము శ్రీ యశ్వంతరావు ముప్పల్లిగారి అధ్యక్షతన 20 వ తేదీన జరిగింది. సంగారెడ్డి తాలూకాలోని పెద్దపులి కుంటలు ఇతర పాడుపడ్డ బావులు నిమిత్తం ప్రభుత్వము వద్దకు రాయబారం పోవుటకై కమిటీ వల్లయ్య (కాంగ్రెస్ నాయకుడు), అగమయ్య యశ్వంతరావుగారలతో ఒక ఉప సంఘం వేయబడింది.

స్థానిక ఆనంద గ్రంథాలయాభివృద్ధి కృషికైకూడా తీర్మానించ బడింది.

సంగారెడ్డి పూర్వమునుండి జిల్లా కేంద్రముగా యుండి జిల్లాకు సంబంధించిన అన్ని కార్యాలయాలు ఉండి ప్రాముఖ్యంగల కేంద్ర స్థానముగా ఉన్నదికూడా. కాని జిల్లా పేరు మెదకుజిల్లా అనగలదు కాబట్టి జిల్లాపేరును సంగారెడ్డి జిల్లా అని మార్చవలెనని మరో తీర్మానాన్ని టి-సి-సి- ఆమోదించింది. మార్కెట్లలో వ్యవసాయ దారులకు తగిన సౌకర్యాలు కల్పించుటకు అధికారులతో చర్చించే నిమిత్తం ఒక ఉప సంఘం ఏర్పాటు చేయబడింది కూడా.

విద్యామంత్రి పర్యటన

హైదరాబాద్, మే 24

విద్యామంత్రి శ్రీ కట్టాంధ్ర రామారావు 28వ తేదీ రాత్రి సికింద్రాబాదునుంచి బయలుదేరి 30వ తేదీ ఉదయం న్యూఢిల్లీ చేరుతారు. మే 31 నుంచి జూన్ 2 వరకూ ఢిల్లీలో వుంటారు. జూన్ 3వ తేదీ న్యూఢిల్లీలో బయలుదేరి 5వ తేదీ సికింద్రాబాదు చేరుతారు.

బోటు మునిగి ముగ్గురి మృతి

భీమవరం వద్ద కాలవలో

హైదరాబాద్, మే 24

భీమవరంవద్ద (తణికెళ్ల గోదావరి జిల్లా) గల ఎనమదుర్రు కాలువలో ఒక పడవ యందు ప్రయాణం చేస్తున్న ముగ్గురు వ్యక్తులు విపరీతమైన గాలి తాకిడికి పడవ మునిగి పోగా మరణించినట్లు వార్త వచ్చింది.

ఈ ప్రమాదం మంగళవారము రాత్రి సంభవించింది.

బోటులో ఆ సమయంలో 20 మంది ప్రయాణం చేస్తున్నారు. 17 మందిని కాపాడారు.

విదేశీ స్కాలర్‌షిప్పులు

ఇటలీ

న్యూఢిల్లీ, మే 24

ఇటలీ దేశంలో 1957 58 వ సంవత్సరంలో లలితకళలలో పోస్టు గ్రాడ్యుయేట్ శిక్షణ పొందేందుకు గాను భారత పౌరులకు మూడు స్కాలర్‌షిప్పులు ఇవ్వబడతాయని ఇటలీ ప్రభుత్వం ప్రకటించినట్లు కేంద్ర విద్యామంత్రిత్వశాఖ కార్యాలయం నుంచి అధికారప్రకటన తెలుపబడింది.

పోస్టుగ్రాడ్యుయేట్ స్కాలర్‌షిప్పులకు 50,000 లైర్లు (అంటే సుమారు 380 రూపాయలు) శిక్షణ కాలంలో ఇవ్వబడతాయి- అభ్యర్థులు లలితకళలలో డిగ్రీ నిగాని లేదా దానిలో సమానమైన డిప్లొమానుగాని పొందియుండాలి వారికి మూడేళ్ళ బోధనానుభవం కూడా ఉండాలి- వయస్సు 35 ఏళ్లకు మించరాదు-

స్విట్జర్లాండ్

శాస్త్రం లేదా సాంకేతిక విజ్ఞానం లేదా ఇంజనీరింగు విద్యలలో స్విట్జర్లాండు విశ్వవిద్యాలయంలో గాని జూరిచ్‌లోని సాంకేతిక విద్యాసంస్థలోగాని 1957-58 సంవత్సరకాలంలో పోస్టు గ్రాడ్యుయేట్ శిక్షణ పొందేందుకుగాను ఇద్దరు భారతీయులకు స్కాలర్‌షిప్పులు ఇవ్వబడతాయని స్విట్జర్లాండు ప్రభుత్వం ప్రకటించినట్లు కేంద్ర విద్యామంత్రిత్వశాఖ కార్యాలయంనుంచి నేడొక అధికార ప్రకటన తెలుపబడింది.

పై స్కాలర్‌షిప్పులకు సంబంధించిన అర్హత వివరాలను, దరఖాస్తు ఫారాలను కేంద్ర విద్యామంత్రిత్వశాఖ స్కాలర్‌షిప్పుల విభాగానికి వ్రాసి పొందవచ్చును. 1957 జూన్ 30 వ తేదీలోగా కేంద్ర విద్యామంత్రిత్వశాఖకు అందేటట్లు అభ్యర్థులతడు దరఖాస్తులను పంపుకోవాలి.

థియేటర్ సెంటర్

హైదరాబాద్ శాఖ

హైదరాబాద్, మే 23

థియేటర్ సెంటర్ హాయిదరాబాద్ శాఖ తన కార్యకలాపాలను యావత్తు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విస్తరించడానికి నిశ్చయించింది.

ఈ సంకల్పంగా హైదరాబాదు ఆంధ్రశాఖల సర్వసభ్యసమావేశాలు జరిగి 7 వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు రెడ్ క్రాస్ మెమోరియల్ హాలులో ఏర్పాటు చేయబడ్డాయి.

విదేశాలకు పంపిన భారత నూనె కంపెనీల లాభాలు

లోకసభలో వివరణ

న్యూఢిల్లీ, మే 24

భారత దేశంలోని నూనె కంపెనీలు, శుద్ధికర్మాగారాలు 1955-56 లో విదేశాలకు ఎంతకనం పంపించింది యీ వేళ లోకసభలో శ్రీ టి-టి ఎన్ మీనన్ ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ కూలమీయ తెలియజేశారు.

1955-56 సంవత్సరాలకు వివరాలు ఇవి:

బర్మా షెల్ ఆయిల్ కంపెనీ దాని అనుబంధ సంస్థలు 1955 లో 33.78 కోట్లు 1956 లో 32 58 కోట్లు విదేశాలకు పంపారు.

స్టాండర్డ్ వాక్యూం ఆయిల్ కంపెనీ ద్వారా 9.58 కోట్లు 1955 లోను 10 74 కోట్లు 1956 లోను విదేశాలకు పంపారు.

కాల్టెక్స్ నుండి సరుగా 8 06 కోట్లు, 5 72 కోట్లు పంపబడింది.

స్టాన్‌వాక్ శుద్ధికర్మాగారం వారు 7.47 కోట్లు, 9 46 కోట్లు పంపారు.

అస్సాం ఆయిల్ కంపెనీ నుండి 94 లక్షలు, 55 లక్షలు పంపబడ్డాయి.

లాభాలు. డివిడెండ్లు యీ కంపెనీలు 1955,56 లో ఇలా విదేశాలకు పంపినవి:

స్టాండర్డ్ వాక్యూం ఆయిల్ కంపెనీ 1 53 కోట్లు 71 లక్షలు; కాల్‌టెక్స్ 1.29 కోట్లు 15 లక్షలు; మిగిలిన కంపెనీలు డివిడెండ్లు పంపలేదని తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘం

హైదరాబాద్, మే 24

హైదరాబాదు ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘం, తెలంగాణ వెనుకబడిన తరగతుల సంఘం, ఆంధ్ర రాష్ట్ర వెనుకబడిన సంఘం యీమూడు విలీనమై ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతులసంఘం స్థాపించడానికి నిశ్చయించబడింది.

జాతీయ ప్రణాళికా దినం

న్యూఢిల్లీ, మే 24

భారత దేశమంతటా ప్రతిసంవత్సరం ప్రణాళికా గోష్ఠులు జాతీయ ప్రణాళికా ప్రశస్తిని సర్వహింగాలను విశ్వవిద్యాలయ ప్రణాళికా గోష్ఠుల కేంద్రకార్యవర్గం చేసిన సిఫారసులలో ముఖ్యమైనవి. ఈ సంవత్సరం జాతీయ ప్రణాళికా దినం, స్వతంత్ర సంవత్సర ప్రణాళికకు పార్లమెంటు ఆమోదం ఒకరోజున వచ్చాయి ఈ సందర్భంలో ప్రదర్శనలు, వక్తృత్వ పోటీలు ఏర్పాటు చేయబడతాయి.

కాస్మోపాలిటన్ హాస్టల్

హైదరాబాద్, మే 23

మొఘల్‌పురంలోని వెనుకబడిన జాతుల కాస్మోపాలిటన్ హాస్టల్ జూన్ 1 వ తేదీన తెరవబడుతుంది. హాస్టలులో చేరదలచినవారు నిర్ణీత ఫారములో దరఖాస్తులను వ్రాసి, జూన్ 15వ తేదీలోగా చార్ మినార్ వద్ద నడ్డార్ మహల్‌లోగల హైదరాబాదు జిల్లా స్పెషల్ పోలీసు సర్కిల్ ఆఫీసుకు పంపుకోవలెను. ఆ తేదీ అనంతరం దరఖాస్తులు అంగీకరించబడవు.

కళాశాలా విద్యార్థులకుమాత్రమే ప్రవేశం ఉంటుంది.

రక్షామిక్క సాంస్కృతిక ప్రదర్శనము

ఖిలో ప్రారంభించబడును

ఉన్న స్థాలకు రు. 150/-, రెండవ వంతాయి రిజర్వు చేయ ప్రాయ శుభము.

తెలిగించటకు అర్హత ఇందువల్ల చేకూరు

సెనగలపంట

సూ—

1953-57 వ సం 23,354,000 ఎకరాలలో) చేయబడినది, 53 50.00. సెనగలు ఉత్పత్తి కాగల వ్యాప్తంగా అధిక యీ పంట అంతకూ ప్రకారం తేలిందని శేం ఆహార, వ్యవసాయమంత్రిత్వశాఖ చెందిన ఆర్థిక గణాంకశాఖ కార్యాయం పరిశోధనాధికారప్రకటనలో 1955 56 సంవత్సరంలో 21.837.00 ఎకరాలలో యీ పంట సేకరబడింది 46,36 000 టన్నుల సెనగ ఉత్పత్తి అయింది. అంటే సగటుకంటే యీ విధాన పంట విస్తీర్ణం సుమారు 5 శాతం తక్కువ. ఉత్పత్తి సుమారు 5.4 శాతం హెచ్చించవచ్చు చూడు.

విత్తనాలు కాలంలో తీసుకున్న స్థితులు అనుకూలంగా ఉన్నందు వలనూ, మధ్యప్రదేశ్, ఢిల్లీ, రాజస్థాన్ రాష్ట్రాలలో యీ పంట విస్తీర్ణం కాలా హెచ్చింది.

...—

గంగపుత్ర మహాసభ వాయిదా

హైదరాబాద్, మే 24

ఈనెల 26, 27, 28, తేదీలలో జరుగవలసిన గంగపుత్ర మహాసభ కలుపు పూర్తి కానందుకు తేదీ పొడిగించి 19, 20, 21 జూన్ మాసములో జరపుటకు నిశ్చయించబడినది.

ఫ్లాటరీ ప్లానింగ్ క్లినిక్ల ఏర్పాటు

హైదరాబాద్, మే 24

జాతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఆంధ్ర ప్రాంతమందు 68, తెలంగాణ ప్రాంతంలో 8 మరియు నియంత్రణ చికిత్సాలయాలను ప్రారంభించడానికి ప్రభుత్వం తలపెట్టినట్లు తేలుతెలుపబడింది- సాంఘిక కార్యక్రమాలు ఆరోగ్యాభివృద్ధి కార్యక్రమాలు సమగ్రంగా అభివృద్ధి చెందేందుకు సాధ్యమైనంత అవకాశం యివ్వడానికి యీ క్లినిక్‌ల ఏర్పాటు అవుతాయి.

ప్రిన్స్ అలీఖాన్ చిత్ర ఖండాల వేలం

న్యూఢిల్లీ, మే 24

ప్రిన్స్ అలీఖాన్‌కు సంబంధించిన చిత్రకళా ఖండాలు నిన్న ఒక వేలంలో జాబితాలు 235 వేల రూపాయలకు అమ్మివేయబడ్డాయి. ఈ వేలం సందర్భంలో ప్రిన్స్ అలీఖాన్, ప్రఖ్యాత అమెరికన్ నటి ఎలిజబెత్ టైలర్ పాల్గొన్నారు.

మైసూర్ అనుకూలము కాలానికి తాళం కొన్నారు.

మదీనదర్‌బార్ అగర్‌బత్తి

విశిష్ట అగరుకముల బత్తీలకంటే శ్రేష్ఠమైనది

నేటిరాత్రి నేటిరాత్రి

మనుష్యత్వము సమత్వము అను సందేశము నిచ్చిన ఒక భక్తునియొక్క గాథ.

గోయల్ వారి 'నర్సి భగత్'

తా॥ నిరూప్ రాయ్, లలితాపవార్, ప్రతిమాదేవి, రాధాకిష్ణ, మదన్‌పురి.

సంగీతము: రవి

దర్శకత్వం: దేవేంద్రగోయల్

రాయల్ హైదరాబాద్. కృష్ణ హైదరాబాద్. చిత్ర సికింద్రాబాద్

నేడు 3 ఆటలు: 3-30; 6-30; 9-30 గం॥

శ్రీ సినీకార్పొరేషన్ రిలీజ్

(Trupix)

100 వ రోజు

పురుషులు, స్త్రీలు - భార్యలు, భర్తలు - పిల్లలు, పండితులు - భక్తులు, ప్రియులు అందరు గొప్ప చిత్రమని పొగడుచున్నారు.

ఫిలిమ్‌స్థాన్ వారి

పేయింగ్ గెస్ట్

తా॥ దేవానంద్, నూతన్, సుభాషిణి, నజీర్, యాకూబ్.

దర్శకత్వం: సుబోధ్ ముఖర్జి.

సంగీతం: యస్. డి. బర్మన్.

అశోక్ టాకీస్ - హైదరాబాద్.

నేడు 3 ఆటలు:- 3-30; 6-30, 9-30 గం॥

(Cima) ఫిలిమ్‌స్థాన్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.



క్యము, ప్రేమ, భక్తిలో మునిగియున్న చిత్రము.

జరాఫీమా

త్వరలో మీ ఊళ్లో వస్తున్నది.

దర్శకత్వము: జి. పి. పావర్. సంగీతం: ఎస్.ఎస్.తీర్పతి.
తారలు: సుశోచన, జయపాల్, లలితాపావర్, ప్రేంఆదీబ్, రూప్‌మాలా, తీవారి.

తేదీకై నిరీక్షించండి

రషీద్ మెహత అండ్ కంపెని పిక్చర్స్.
Edin & Co

నేటిరాత్రి 6 వ మహత్తర వారము నేటిరాత్రి

ప్రజామన్ననపరిరోజుకు హెచ్చుచున్నది.

అంజలి పిక్చర్స్

"సువర్ణసుందరి"
[తెలుగు]

తా॥ అంజలి, నాగేశ్వరరావు, రేలంగి, రాజసులోచన, గిరిజ, సూర్యకళ, రమణారెడ్డి, గుమ్మడి, బాలకృష్ణ.
దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య.
సంగీతము: ఆదినారాయణరావు.

దీపక్ మహల్ కమల్
హైదరాబాద్: హైదరాబాద్.
రాజేశ్వర్ సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 2.0, 5-45, 9-30 గం॥
ప్రభాత్ నిజామాబాద్. హనుమాన్ రాయచూర్
రాజరాజేశ్వరి వరంగల్.

(Trupix) కమ్రి ఫూర్తిరీస్.

కరాళంగారి భారతదేశాన్ని ప్రజల సందర్శనార్థం గాంధీభవనంలో ఉంచినప్పటి చిత్రం. అయన కమారుడు శ్రీ హనుమంతరావు, కమ్మని కమారై కమారి సూర్యకుమారి దుఃఖిస్తుండటం ఇందు చూడవచ్చును. ముఖ్యమంత్రి) శ్రీ సంజీవరెడ్డి రెవిన్యూమంత్రి) శ్రీ కళా వెంకటరావు, ప్లానింగ్‌మంత్రి శ్రీ వి. బి. రాజు, ఎ. పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారలు కూడా ఫోటోలో ఉన్నారు. — "మిలాప్"

గ్రామకరణం హత్య

హైద్రాబాద్, మే 24

కర్నూలు జిల్లాలోని ముసలి మందును గ్రామంలోని కరణాన్ని బుధవారం రాత్రి ఎవరో కాల్చి చంపారు.

ఈసందర్భంలో పోలీసులు దర్యాప్తు చేసి అబ్బాస్‌మియా అనువాడిని మరో ఇద్దరిని అరెస్టు చేశారు.

కార్మికశాఖ కార్యదర్శిగా ఇంకా ఎవరూ తేల్చబడ లేదట

హైద్రాబాద్, మే 24

బోర్డాఫ్ రెవెన్యూ మాజీ సభ్యుడుగా నియమించబడిన శ్రీ కె-ఎస్- అనంతరామన్ స్థానే కార్మిక శాఖ కార్యదర్శిగా ఎవరిని నియమించే విషయము ఇంకా తేల్చబడ లేదనీ ముఖ్యమంత్రి కింకా కాగు పేర్లు సూచింపలేదనీ చీఫ్ సెక్రటరీ శ్రీ పాయ్ తెలిపినారు.

ప్రస్తుతం కమోత్పత్తిశాఖ డైరెక్టరు భగవాన్‌దాస్, హైద్రాబాదు జిల్లా కలెక్టర్ మేజర్ ఎస్-కె- గుప్త స్వామిగార్ల పేర్లు యీ సందర్భంలో వ్యవహరించబడుతున్నాయి.



మంగళవారం నాడు గాంధీ భవనంలో ఉంచబడిన శ్రీ కాళంగారి భారత దేశంపై ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి పూలమాలను వేయడం ఈ ఫోటోలో చూడవచ్చును. "మిలాప్"

7 వ మహత్తర వారము

ఎ. వి. యమ్. వారి

'మిస్ మేరీ'

ప్రభాత్
హైద్రాబాదు.
కర్నాటక్ ఫిలిమ్స్ రిలీజ్.
Trupix

బోస్టన్ విశ్వవిద్యాలయక్లబ్

అధ్యక్షుడుగా భారత విద్యార్థి ఎన్నిక

బోస్టన్, మే 24

అంబెల్లూర్ శ్రీధర్ అనే భారత విద్యార్థి అమెరికాలో బోస్టన్ విశ్వవిద్యాలయపు కాస్మొపాలిటన్ క్లబ్బు అధ్యక్షుడుగా ఎన్నికైనారు. ఈ విద్యార్థి కేరళ రాష్ట్రంలో మంజేరికి చెందినవారు.

ఈ క్లబ్బుకు ఎన్నికైన మిగతా వారు హైతి, జోర్డాన్, అమెరికాలకు చెందినవారు.

సాంస్కృతిక, సాంఘిక కలాపాలా ద్వారా అంతర్జాతీయ సుహృద్భావాన్ని పెంపొందించటం వంటి విస్తృత-ఆశయంగల క్లబ్బు ఇది. ఇందులో 125 మంది అమెరికన్ విదేశ సభ్యులున్నారు.

గత సంవత్సరంలో జరిగిన ఏడు మాస సమావేశాలను సూచిస్తూ 17 దేశాలకు చెందిన 30 రకాల వంటకాలతో ఒక అంతర్జాతీయ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంలో ఈజిప్టు-ఇజ్రేల్ వివాదం గురించి సాధారణ చర్చ, 'భారతదేశంలో ఒక రాత్రి, అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఈ క్లబ్బు అధ్యక్షుడుగా ఎన్నికయిన భారత విద్యార్థి ఇక్కడ డాక్టర్ డిగ్రీకై కృషి చేస్తున్నాడు.

జంట నగరాలలో నీటి సరఫరా

హైద్రాబాద్, మే 24

ఒక ప్రభుత్వ పత్రికా ప్రకటన యీ విధంగా పేర్కొంటున్నది: "హైద్రాబాదు, సికింద్రాబాదు నగరాలలో నీటి కొరతను గురించి కొన్ని స్థానికపత్రికలలో ప్రకటించబడుతున్న వార్తల విషయములో ప్రజల సమాచారము కొరకు యీ క్రింది వివరణ యివ్వబడుతున్నది.

జంట నగరాలలోని రక్షిత నీటి సప్లయి పథకమును విస్తృతీకరించవలసిన ఆవశ్యకతను ప్రభుత్వము గుర్తించేయున్నది. హిమాయత్ సాగర్‌నుండి రోజుకు అదనంగా 9 మిలియన్ గ్యాలన్ల నీటిని సాధించడానికి ఉద్దేశించిన పథక మొకటి 1954 లో మంజూరై 1957 మార్చి నాటికి పూర్తి కావలసి ఉన్నది. దురదృష్టవశాత్తు యిటీవల సూయజ్ కాలువమూయబడినందున ఇంగ్లండు నుండి ఫిల్టర్ యంత్రమును దిగుమతి చేసికొనుటకు మెసర్స్ కాండీఫిల్టర్స్ కంపెనివారికి వీలు కలుగలేదు. ఈ యంత్రమును దాని సామగ్రిని ఇండియాలోనే సంపాదించ వలెనని ప్రయత్నము జరిగినది. కాని అది లభ్యము కాలేదు. ఇప్పుడు మళ్ళీ సూయజ్ కాలువ తెరువబడినందున తక్షణమే ఫిల్టర్ యంత్రమును తెప్పించుటకు తగినచర్యలు గైకొనబడినవి. ఈ పని వచ్చే అక్టోబరులోగా అన్ని హంగులతో పూర్తి అవుతుంది. కాగా దివరకు ఫిల్టర్ యంత్రమును తెప్పించుకొని స్థాపించుకొనుట జరిగినయెడల యిది సాధ్యమవుతుంది. ఈ లోగా వీలైనప్పుడల్లా నీటికొరతఉన్న ప్రాంతాలకు అదనంగా నీటి సప్లయిచేయుటకు పంపింగు కార్యక్రమం నిర్వహింపబడుతుంది.

జంట నగరాలలో జనాభా యెక్కువగుటమూ అవసరాలు పెరిగిపోతున్నందున హైద్రాబాదు నగరానికి 70 మైళ్ళ దూరములోగల దేవనూరు రిజర్వాయరునుండి నీటిని తెప్పించే ప్రతిపాదనకూడా ఆలోచనలో ఉంది. ఈ సందర్భంలో కొలదికాలములోనే సర్వే కార్యక్రమం ప్రారంభమవుతుంది.

పోతే సికిందరాబాదు నగరానికి గాను జరిగిన నీటి సప్లయి ఏర్పాట్ల విషయంలో ప్రస్తుతం అమలులో ఉన్న ఒప్పందంప్రకారం సికిందరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌కు హైద్రాబాదు వాటర్‌వర్క్స్ శాఖ వారు రోజుకు 2 మిలియన్ గాలన్ల నీరు సప్లయిచేస్తారు. ఆ నీటిని కార్పొరేషన్ ప్రజలకు సప్లయి చేస్తుంది.

హిమాయత్ సాగర్‌నుండి సప్లయి యేర్పాట్ల కార్యక్రమం ప్రారంభమైనప్పుడు సికిందరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు రోజుకు అదనంగా ఇంకొక మిలియన్ గ్యాలన్ల నీరు యివ్వడానికి సాధ్యమవుతుంది. తక్షణమే యిబ్బంది కొంతవరకు తొలగించటానికిగాను పంపింగు గంటలు 20 నుండి 23 వరకు పెంచబడినవి. దీనివల్ల సికిందరాబాదు మునిసిపాలిటీకి రోజుకు రెండున్నర లక్షలగ్యాలన్లనీరు అదనంగా తీసుకోడానికి వీలు కలుగుతుంది"

అధికాహారోత్పత్తికి తీసుకోదగు చర్యలు

భారత రాజధానిలో కేంద్ర సంఘం సమావేశం

న్యూఢిల్లీ, మే 24

సమాజ వికాస, జాతీయ వికాస కార్యక్రమ ప్రాంతాలలో యితోధికంగా ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసేందుకు తీసుకోదగు చర్యలను గురించి 12వ తేదీన యిక్కడ సమావేశమయిన సమాజాభివృద్ధి వ్యవహార కేంద్ర సంఘం చర్చలు జరిపింది- యీ సమావేశానికి భారత ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షత వహించారు-

ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ వి- టి- కృష్ణమాచారి, కేంద్ర ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ అజిత్‌ప్రసాద్ జైన్, ప్రణాళికా కార్యక్రమశాఖ మంత్రి శ్రీ జి- ఎల్- నందా, కేంద్రవాణిజ్య పారిశ్రామిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి, రక్షణ శాఖమంత్రి శ్రీ వి-కె- కృష్ణమేనన్, సమాజాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఎస్- కె- డే, సహకార శాఖ మంత్రి శ్రీ పంజాబ్‌రావు దేశముఖ్, ప్రణాళికా సమితి సభ్యుడు డాక్టర్ జె- సి ఘోష్, అభివృద్ధి కార్యక్రమ సమీక్షకసంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎ- కె- ఆర్- వి- రావులు యీ సమావేశానికి హాజరయ్యారు. —

వినోద యాత్రిక సమాచార కేంద్రం

హైద్రాబాద్‌లో నెలకొల్పాలని కేంద్రసంకల్పం

న్యూఢిల్లీ, మే 24

హైదరాబాదులో వినోద యాత్రిక సమాచార కేంద్రాన్ని నెలకొల్పవలసిందని కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరిందని 1957-58 వ సంవత్సరంలో యీ కేంద్రాన్ని నిర్వహించడానికయే ఖర్చులో సగభాగాన్ని అంటే సుమారు అయిదు లక్షల రూపాయల మొత్తాన్ని సబ్సిడీగా ప్రభుత్వం కింద పాండుపరిచేందుకు [illegible] బహదూర్ శాస్త్రి, [illegible] రఘువీర్ సింగ్ అడిగిన ఒక ప్రశ్నకు పార్లమెంటులో జవాబుచెప్పారు.

రేడియో

ఐసోటోపులు

యునెస్కో ఆధ్వర్యాన సమావేశం

పారిస్, మే 24

శాస్త్ర పరిశోధనలలో రేడియో ఐసోటోపులు అనే విషయంపై విశ్వరాజ్య సమితి విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక విషయాల సంస్థ (యునెస్కో) ఆధ్వర్యాన పారిస్ ఫాకల్టీ ఆఫ్ మెడిసిన్‌వద్ద సెప్టెంబరు 9 నుండి 20 వరకు ఒక సమావేశం జరుగనున్నది.

ఈ సమావేశానికి 30 కి పైగా దేశాలనుంచి, వెయ్యి మందికి పైగా ప్రతినిధులు రాగలరనుకొంటున్నారు.

శాస్త్ర పరిశోధనలలో రేడియో ఐసోటోపులను ఉపయోగించటానికి సంబంధించిన కొత్త ఆలోచనలు, పద్ధతులను గురించి చర్చించటం ఈ సమావేశ ప్రధానోద్దేశం.

న్యూయార్క్‌కు మీనన్ ప్రయాణం

బాంబాయి, మే 24

విశ్వరాజ్యసమితి ప్రస్తుత సమావేశంలో పాల్గొనడానికి రేపు లండన్ మీదుగా న్యూయార్కు బయలుదేరేనిమిత్తం కేంద్ర పరిశుభ్రత రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమేనన్ ప్రత్యేక విమానంలో నేడు ఢిల్లీనుండి యిక్కడికివచ్చారు. అయన వెంట ఎయిర్ మార్షల్ ముఖర్జీ ఉన్నారు.

కాగా న్యూయార్క్‌లో ఉండగా భద్రతా మండలి కౌన్సిల్ సమావేశం ఏర్పాటైతే ఇండియా తేనను జాతీయ గణనకు విశేషాధికారుల మీనన్ తెలిపారు.

అయన ఢిల్లీనుండి బాగాన్ పోయి పాయంత్రం నగరంలోని గోవన్ జాయకుల్ని కలిసి గోవా సమస్యపై చర్చలు జరిపారు. ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఢిల్లీలో ప్రతిపక్ష జాతీయ నాయకుల్ని అభిప్రాయాలని మీనన్ తెలిపారు.

ఆదివాసులు జాతీయ నిర్బంధ కేంద్రం

[illegible] జిల్లా కల్వకుర్తి తాలూకాలో గ్రామాన్ని ఆదివాసులు జాతీయ నిర్బంధ కేంద్రానికి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి 26-5-57 న జరుపవలసిన ప్రారంభోత్సవ కార్యక్రమం వాయిదాపడింది.

హైదరాబాద్‌లో ప్రప్రథమముగా

గోల్డు మెడల్ షటిల్ బ్యాడ్‌మింటన్ ఛాంపియన్ ఫైనల్స్

రాజస్థాన్ క్లబ్, బేగంబజార్, హైదరాబాద్- (ద) వారిచే ఏర్పాటు చేయబడినది.

చూడండి

నందు నటేకర్

ఇంకా ఇతర భారత ఛాంపియనులు ఆడునట్టి.

రాజాబహద్దూర్ నర్ బన్సీలాల్ బాలిక విద్యాలయమునందు

1957 సం॥ మే 26 వ తేదీ నుండి 29 వ తేదీ వరకు

సీజన్ టికెట్లు.	రోజు టికెట్లు.
రు. 15/-; 10/-; 5/-; 3/-;	రు. 3/-; 2/-; 1/-;

టిక్కెట్లు దొరుకు స్థలములు.

ఆథియాద్ స్పోర్ట్సు, స్టేషన్‌రోడ్, హైదరాబాదు. ఫోన్: 4321.
ఆంధ్ర మెడికల్ హాల్, అబిడ్స్‌రోడ్, హైదరాబాదు. ఫోన్: 5434.
ఆర్. వానకోరామ్, కత్తెరకట్టి, హైదరాబాదు. ఫోన్: 5030.
యూనియన్ ట్రాన్స్‌పోర్ట్ సర్వీస్, మోతీలాల్, హైదరాబాదు. ఫోన్: 5721.
బుద్దేవ్ గోవర్ధన్, బేగంబజార్, హైదరాబాదు, ఫోన్: 4831.
కెయిన్ మెడికల్ హాల్, సుభాష్‌గంజ్, హైదరాబాదు-(ద)
కమల్స్, సికింద్రాబాదు. ఫోన్: 6247.
క్వాలిటి, సికింద్రాబాదు. ఫోన్: 6962.
లిబర్టి ఫొటో స్టుడియో, జోబిలీహిల్స్, హైదరాబాదు. ఫోన్: 21.0.

(Bahar)

నేటి రాత్రి 4 వ మహత్తర వారం నేటి రాత్రి

ప్రతివారిచే పొగడబడినగాథ. ప్రతికుటుంబము చూడవలసిన చిత్రం

మోడరన్ థియేటర్స్ వారి 'పీరకంకణం'

తారాగణం: ఎన్- టి- రామారావు, రేలంగి, జగ్గయ్య, జమున, కృష్ణకుమారి, గిరిజ, గుమ్మడి, రమణారెడ్డి, కె. వి. యస్. శర్మ.

దర్శకత్వం: జి. ఆర్. రావు
సంగీతము. దక్షిణామూర్తి.

ఒకేవర్యాయము: దిల్‌షాద్ మినర్వా
హైద్రాబాదు. సికింద్రాబాదు.
చాదర్ఘాట్
వరంగల్.

నేడు 3 ఆటలు: 2-30; 6-00; 9-30 గం॥
(Oi a) పూర్ణా పిక్చర్స్ విడుదల.

Edited Printed & Publihedby N NarottamReddy M.A. Forthe Golkond Patarika Ltd atthe GolkndaPress Hyderabad